# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 28, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


కొత్తగూడెం కార్పొరేషన్‌కు

## పాల్వంచ పేరు చేర్చాలి...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ పాత వైభవం, ప్రజా ఆకాంక్షల మేరకే ఈ డిమాండ్

అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం

కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును కొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు.

2లో



2లో

## పరిహారమిచ్చాకే పనులు చేయండి

అశ్వారావుపేట/ప్రభాతవార్త : దొంతికుంట చెర్వు చుట్టూ రింగ్‌బండ్ నిర్మాణానికి చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నందున ఈ వాటర్‌బాడీకి అనుకుని ఉండే తమ ప్రైవేటు భూమికి నష్టపరిహారమివ్వకుండా తాము ఇరిగేషన్ అధికారులను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతింపబోమని పట్టణ ప్రముఖులు కోటగిరి రామమోహన్‌రావు శుక్రవారం నాడు లిఖిలపూర్వక విజ్ఞప్తి చేశారు. **2015** సంవత్సరంలో.,సర్వే నెంబర్: 1333 లో కొందరు భాగస్వాములతో కలిసి తాము నాల్గు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ద్వారా 3200 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, ఇందులో కొంత భాగాన్ని ఇతరులకు విక్రయించగా తమకింకా ఇక్కడ గరిష్ఠంగా ఓ 1000 గజాలు మిగిలి ఉన్నదని మోహన్‌రావు తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు. సర్వే నెంబర్: 1349 లో దొంతికుంట చెర్వు లొకేటయి ఉండగా.,తమ భూమి దీనికి ఆనుకుని దక్షిణ దిక్కుగా., సరిగ్గా చెర్వుకి సరిహద్దుగానే ఉన్నదన్నారు.

మా ప్రైవేట్ భూమిలోకి రింగ్ రానీయం

ఇంతకాలం సాగునీటి వనరని ఊరుకున్నాం

చెర్వు విస్తీర్ణం తగ్గిపోతే రైతులసంగతేంటి

దొంతికుంట స్వరూపం మార్చడం

చట్టవిరుద్ధం.. న్యాయ పోరాటానికి అంతా సిద్ధం.. మరో పక్కన రైతు పోరాటం ఉధృతం

పేదల గుడిసెలను కూల్చిన పాపం

## ముగ్గురు మంత్రులదే..

వారి పాపం కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా తగులుతుంది..

కేటీఆర్ వస్తున్న సమయంలో బాధితులను బెదిరించిన కాంగ్రెస్ నాయకులు...

మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

బిఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న జిల్లా మంత్రులు..

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్..




2లో

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం: వెలుగుమట్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్సీ తాతా మధు స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ..కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎలక్ట్రానిక్ ,ప్రింట్ మీడియా మిత్రులకు జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వెలుగుమట్లలో జరిగిన ఘటన కేవలం కొద్దిమంది సమస్య కాదని, ఇది రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఎదుర్కొంటున్న అన్యాయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.



## పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి..

ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం : ప్రజలకు లబ్ది చేకూరేలా కేంద్ర ప్రాయోజిత పథకాలను జిల్లాలో పూర్తి స్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలనీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి, రాందాస్ నాయక్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి..

10 వేల ఇందిరమ్మ ఇళ్లకు స్లాబింగ్ పూర్తి....

ఖమ్మం జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం

కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్

2లో

# పరిహారమిచ్చాకే పనులు చేయండి

మా ప్రైవేట్ భూమిలోకి రింగ్ రానీయం

ఇంతకాలం సాగునీటి వనరని ఊరుకున్నాం

చెర్వు విస్తీర్ణం తగ్గిపోతే రైతులసంగతేంటి

దొంతికుంట స్వరూపం మార్చడం చట్టవిరుద్ధం

న్యాయ పోరాటానికి అంతా సిద్ధం

మరో పక్కన రైతు పోరాటం ఉధృతం

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** దొంతికుంట చెర్వు చుట్టూ రింగ్‌బండ్ నిర్మాణానికి చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నందున ఈ వాటర్‌బాడీకి అనుకుని ఉండే తమ ప్రైవేటు భూమికి నష్టపరిహారమివ్వకుండా తాము ఇరిగేషన్ అధికారులను ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతింపబోమని పట్టణ ప్రముఖులు కోటగిరి రామమోహన్‌రావు శుక్రవారం నాడు లిఖితపూర్వక విజ్ఞప్తి చేశారు. 2015 సంవత్సరంలో.,సర్వే నెంబర్: 1333 లో కొందరు భాగస్వాములతో కలిసి తాము నాల్గు రిజిస్టర్డ్ డాక్యుమెంట్ల ద్వారా 3200 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, ఇందులో కొంత భాగాన్ని ఇతరులకు విక్రయించగా తమకింకా ఇక్కడ గరిష్ఠంగా ఓ 1000 గజాలు మిగిలి ఉన్నదని మోహన్‌రావు తన విజ్ఞప్తిలో పేర్కొన్నారు. సర్వే నెంబర్: 1349 లో దొంతికుంట చెర్వు లొకేటయి ఉండగా.,తమ భూమి దీనికి ఆనుకుని దక్షిణ దిక్కుగా., సరిగ్గా చెర్వుకి సరిహద్దుగానే ఉన్నదన్నారు. ఐతే ఇన్నాళ్ళూ సాగునీటి వనరుగా ఉన్న కారణంగా తాము ఈ పట్టాభూమి గురించి అంతగా పట్టించుకోలేదని, బ్యాక్ వాటర్ పోటేసేందుకు వీలుగా ఇందులో ఎలాటి నిర్మాణాలనూ తాము చేపట్టకుండా వదిలేశామన్నారు. మ్యాగ్జిమమ్ ట్యాంక్ లెవెల్ (ఎంటిఎల్) అవసరాలకూ తమ ప్రైవేట్ భూమి ఉపకరించేందుకు వీలుగా త్యాగం చేశామన్నారు. ఐతే ఇప్పుడు ఈ అమూల్యమైన సాగునీటి చెరువు భౌగోళిక స్వరూపాన్నే ఏకంగా మార్చిపారేసి.,నిర్దాక్షిణ్యంగా నిబంధనలకు విరుద్ధంగా ట్యాంక్ చుట్టూ వాకింగ్ ట్రాక్ పేరుతో వ్యవసాయే తర నిర్మాణాలు చేస్తున్న కారణంగా తమపట్టా భూమిని ఎట్టిపరిస్థితుల్లో వదలబోమని కోటగిరి స్పష్టం చేశారు. ఇరిగేషన్ అవసరాలకు కాకుండా ఇతరత్రా ఇలా సాగేతర పనులు చేస్తే తమకు వీటితో సంబంధం లేదన్నారు. అందువల్ల తమకు ఎంతయితే ఇక్కడ పట్టాభూమి ఉన్నదో అంతవరకూ 2013 భూసేకరణ చట్టం ద్వారా ఏక్వయిర్ చేయాల్సిం దేనన్నారు. అలా కాకుండా బలవంతంగా ఏదయినా ప్రయత్నాలు చేస్తే తాము తక్షణం హైకోర్టుని ఆశ్రయిస్తామని మోహన్‌రావు తెలిపారు. సుప్రీం కోర్టు ఇలాంటి విషయంలో గతంలో ఇచ్చిన తీర్పులు శిరోధార్యమన్నారు. "సాగునీటి వనరులను ఎట్టిపరిస్థితుల్లోనూ పరిశ్రమలకు లేదా ఏదేని ఇతర వ్యవసాయేతర అవసరాలకు డైవర్ట్ చేయరాదు. ఇది ఘోరమైన నేరం (గ్రూస్‌లీ ఇల్లీగల్)" అని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించిన విషయాన్ని కోటగిరి గుర్తు చేశారు. అంతేకాదు వీటిని రక్షించాల్సిన గురుతర బాధ్యత కూడా ఆయా రాష్ట్రప్రభుత్వాలదేనని న్యాయస్థానం చెప్పిందనే ముఖ్య విషయాన్ని అశ్వారావుపేట నీటిపారుదల విభాగం గుర్తుపెట్టుకుని వ్యవహరించాలని, చెర్వుకి సరిహద్దులో ఉన్న తమ భూములకు సంబంధించి కనీస సర్వే చేయకుండా, తమను పిలవకుండా తమ సమక్షంలో చెర్వు హద్దులు నిర్ధారించకుండా.,ఏకపక్షంగా ఇలాంటి వ్యవసాయేతర విధ్వంసానికి పాల్పడితే చూస్తూ ఊరుకుంటామని ఎలా అనుకున్నారో చెప్పాలని ఆయన ఇరిగేషన్‌ని నిలదీశారు. ఈ తంతు పూర్తచ్చేదాకా రింగ్‌బండ్ నిర్మాణాన్ని తాత్కాలికంగా ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



పరిహారమివ్వాలని విజ్ఞప్తి చేస్తున్న కోటగిరి

### నీటిని వృధా చేయడం అక్రమం : చెన్నూరి రామకృష్ణ

ఇదే సందర్భంలో ఆయకట్టు రైతులు సయితం ఆందోళనకు ఉపక్రమిస్తు న్నారు. ప్రతీ నీటిబొట్టునీ ఒడిసి పట్టేందుకు మానవాళి తపన పడుతుంటే., లక్షల లీటర్లను ఈవిధంగా చెర్వునుంచి అడ్డగోలుగా అన్‌లోడ్ చేసి పారే యడం మంచిదికాదని రైతు సంఘ నాయకుడు చెన్నూరి రామకృష్ణ ఆందో ళన వ్యక్తం చేశారు. వచ్చేది వేసవి కాలమని చెర్వులోని సహజసిద్ధ నీటితో అనేక అవసరాలు ఉంటాయని, ఏదేని అత్యవసర పరిస్థితులూ ఎదురు కావచ్చని, మరి ఇవేమీ ఆలోచించకుండా జలసిరులను మట్టిపాల్జే యడం సహేతుకం కాదని నిగ్గదీశారు. ఇలా నీళ్ళను మోటార్లతో బయటికి పంపే సందర్భంలో కనీసం చెర్వుకింద ఉండే రైతులకు మాటమాత్రంగానైనా చెప్ప లేదని, తాము కూడా దీనిపై న్యాయపోరాటం చేస్తామని కృష్ణ పేర్కొన్నారు.

# పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి....

మొదటిపేజీ తరువాయి

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా వచ్చిన వికసిత్ భారత్ జి రామ్ జి పథకం మార్గదర్శకాలు ప్రతి ప్రజా ప్రతినిధికి అందేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా నడిచే వివిధ వైద్య సేవలలో ఉన్న ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీకి చర్యలు తీసుకోవాలని, ఖమ్మం ఆసుపత్రి మరమ్మత్తు, క్రిటికల్ కేర్ బ్లాక్, ఇతర మౌలిక వసతుల పనుల పురోగతి వివరాలు అందించాలని అన్నారు. జిల్లాలో ప్రైవెట్ ఆసుపత్రిలో అధికంగా సి సెక్షన్ ఆపరేషన్స్ జరుగుతున్నాయని, దీని పై కలెక్టర్ రివ్యూ నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి పనులపై రిపోర్ట్ అందించాలని, సంబంధిత మంత్రితో సమావేశమయి నూతనంగా నిర్మించిన ఎన్ హెచ్ త్వరగా ఓపెన్ అయ్యేలా చూస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లాలోని ఐటిఐ, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు పెద్ద ఎత్తున ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా లో ఉన్న సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ కు కేంద్రం నుంచి నిధులు సాధించేలా ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రాబోయే రబీ సీజన్ లో ధాన్యం కొనుగోలు రవాణా కోసం వినియోగించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్నం భోజన నాణ్యతను జిల్లా అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని, 45 లక్షల రూపాయలతో ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో 3 వారాల వ్యవధిలో చెరువు పక్కన వేస్తున్న డంప్ తొలగించాలని, రోడ్డు పక్కన చెత్త డంప్ చేయరాదని అన్నారు. జిల్లాలో పోడు పట్టాలలో బోర్లు వేసుకునేందుకు కొన్ని చోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అవసరమైన వసతుల అంశాలకు సంబంధించి తయారు చేసిన సంక్షిప్త నివేదిక ప్రజాప్రతినిధులకు అందించాలని, వీటిని ప్రభుత్వం ద్వారా మంజూరు అయ్యేలా ప్రజాప్రతినిధులు తమ వంతు ప్రయత్నం చేయాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో 9 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ చేపట్టేందుకు పటిష్ట కార్యాచరణ చేపట్టామని, దీని వల్ల మహిళల్లో సర్వైవల్ క్యాన్సర్ రాకుండా చేయవచ్చని తెలిపారు. ఆర్.ఓ.బీ పనులు, టోల్ టెండరింగ్ పనులు సమాంతరంగా జరగాలని అన్నారు. మార్చి 20 నాటికి జిల్లాలో అత్యధికంగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు అవసరమైన చర్యలు పూర్తి చేస్తామని తెలిపారు. జాతీయ రహదారులకు సంబంధించి భూ సేకరణ చివరి దశకు చేరుకుందని, భూ సేకరణ అంశం కోర్టులో పెండింగ్ ఉన్న వాటిపై రైతులతో చర్చిస్తూ సమస్య పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశకు చేరుకున్నాయని, వీటిని 2 నెలల్లో పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేలా పనిచేస్తున్నామని అన్నారు. ధంసలాపురం వద్ద అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కేటాయించి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. వైరా పట్టణ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు అనువైన స్థలం కేటాయింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ..ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం స్థానంలో నూతనంగా ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జి రాంజీ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ కూలీలకు పని వేళలు ఏమైనా తగ్గాయా స్టడీ చేసి రిపోర్ట్ అందించాలని కోరారు. జిల్లాలో మంజూరు అయిన ఉపాధి హామీ పనులు, వాటి పురోగతి మనకు ఇంకా రావాల్సిన పెండింగ్ బకాయిల అంశం ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో అనేమియా బారిన పడే పిల్లలను గుర్తించి అవసరమైన పోషకాహారం అందేలా చూడాలని అన్నారు. ఆసుపత్రులలో సి సెక్షన్ డెలివరీ తక్కువ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం దేవరపల్లి ఎన్.హెచ్ ఎప్పటి వరకు ఓపెనింగ్ అవుతుందో చెప్పాలని, ఎన్.హెచ్ ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ..వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పొందిన రైతులు బోర్లు వేసేందుకు, కరెంట్ పెట్టుకునేందుకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కొంత మందికి నిర్మాణం మధ్యలో ఎల్ 1 నుంచి ఎల్ 3 మార్చడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, మొదటి దశలో మంజూరు చేసిన ఇండ్లు వర్షాకాలం రాకముందే పూర్తయ్యే విధంగా కృషి చేయాలని కోరారు...సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ డిప్యూటేషన్ పై మరో చోట పని చేయడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. సత్తుపల్లి ఆసుపత్రికి కేటాయించిన అంబులెన్స్ డ్రైవర్ పోస్ట్ శాంక్షన్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ సమస్యల కారణంగా త్రాగునీటి ఇబ్బంది గ్రామాలలో ఉందని, వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, మున్సిపల్ చైర్ పర్సన్లు, సర్పంచులు, జిల్లా అధికారులు, దిశ కమిటీ సభ్యులు, మునిసిపల్ కమీషనర్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం కార్పొరేషన్‌కు
# పాల్వంచ పేరు చేర్చాలి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ పాత వైభవం, ప్రజా ఆకాంక్షల మేరకే ఈ డిమాండ్

అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం

కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును ˇకొత్తగూడెం పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ నూతన కార్పొరేషన్‌కు కేవలం కొత్తగూడెం పేరు మాత్రమే ఉందని, పాల్వంచ పేరు చేర్చాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని, వారి మనోభావాలను గౌరవిస్తూ పేరు మార్చాలని ఎమ్మెల్యే కోరారు. పాల్వంచకు ఘనమైన చరిత్ర ఉందని, గతంలో ఇది ఒక సంస్థానంగా, ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా విరాజిల్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాల్వంచ పేరును కార్పొరేషన్‌లో చేర్చడం ద్వారా ఆ ప్రాంత గౌరవాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడినట్లవుతుందని కూనంనేని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరు మార్పు విషయంలో పాల్వంచ ప్రజల కోరిక అత్యంత సమంజసమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరితగతినˇకొత్తగూడెంపాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్‌గా అధికారిక ప్రకటన వెలువడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ పంపిన లేఖలో ఆయన వివరించారు.

## పేదల గుడిసెలను కూల్చిన
# పాపం ముగ్గురు మంత్రులదే ...

వారి పాపం కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా తగులుతుంది..

కేటిఆర్ వస్తున్న సమయంలో బాధితులను బెదిరించిన కాంగ్రెస్ నాయకులు... మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం బిఆర్ఎస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నజిల్లా మంత్రులు.. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్..

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం:** వెలుగుమట్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్సీ తాతా మధు స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ..కేటీఆర్ పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎలక్ట్రానిక్ ,ప్రింట్ మీడియా మిత్రులకు జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వెలుగుమట్లలో జరిగిన ఘటన కేవలం కొద్దిమంది సమస్య కాదని, ఇది రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఎదుర్కొంటున్న అన్యాయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కూల్చివేతలు, జీవనాధారాల నాశనం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. బాధితుల తరఫున పూర్తి న్యాయపోరాటం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చినా ఖర్చులన్నీ పార్టీ భరిస్తుందని ప్రకటించారు.జాతీయ ,రాష్ట్ర మానవ హక్కుల సంఘాలకు ఫిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమిషన్లకు కూడా విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు తక్షణ పునరావాసం కల్పించా లని, కూల్చివేత జరిగిన అదే ప్రదేశంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి బాధితులకు కేటాయించాలని, బాధితులను బెదిరింపులకు గురి చేయకుండా జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని,నిర్బంధంలో ఉన్న వారిని గౌరవప్రదంగా వ్యవహరించి, వారికి తగిన సౌకర్యాలు కల్పించా లని, ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రత్యక్ష పోరాటాలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశం లో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా నాయకులు ఆర్ జే సి కృష్ణ, ఉప్పల వెంకటరమణ, బిచ్చల తిరుమల రావు, గుండ్లపల్లి శేషు, మహమ్మద్ తాజుద్దీన్, బంక మల్లన్న , లింగన్న బోయిన సతీష్, బలుసు మురళి కృష్ణ, సద్దాం షేక్, మహమ్మద్ రఫీ, నారమళ్ళ వెంకన్న, ఆర్యంపులి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఒక విద్యార్థి పరీక్షకు మరొక విద్యార్థి హాజరు

**గమనించి పట్టుకున్న ఇన్విజిలేటర్**

**కేసు నమోదు చేసిన పోలీసులు**

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.

ఖమ్మం నగరంలో ని ఓ ఇంటర్మీడియట్ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష రాసేందుకు ఒక విద్యార్థికి బదులు మరొక విద్యార్థి హాజరు కావడంతో గమనించిన ఇన్విజిలేటర్ అతడిని పరీక్ష రాయకుండా ఆపి విద్యాశాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఖమ్మంలోని కృష్ణవేణి కోపరేటివ్ జూనియర్ కాలేజ్ నెహ్రూ నగర్ నందు ఇంటర్మీడియట్ ఫస్టియర్ ఇంగ్లీష్ ఎగ్జామ్ వ్రాయవలసి ఉన్న భూక్య గణేష్ స్థానంలో కేలోత్ వంశీ చౌహాన్ అనే అతను పరీక్ష రాస్తుండగా, ఇన్విజిలేటర్స్ ఓఎంఆర్ షీట్ మీద ఉన్న సంతకానికి అసలు అభ్యర్థి సంతకానికి తేడా గమనించి అతనిని పట్టుకోగా, పరీక్ష రాయవలసి ఉన్న అభ్యర్థి అయిన గణేష్ యొక్క తండ్రి భద్రు, వంశీ చౌహాన్ కు డబ్బులు ఇస్తానని ఆశ చూపించి ఎగ్జామ్ రాపిస్తున్నాడని ఒప్పుకున్నందున, ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెంట్ అయిన బుడిగం స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు ముగ్గురు వ్యక్తులపై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భూధాన్, ప్రభుత్వ భూముల ఆక్రమణలు

**అక్రమ వ్యాపారాలు చేసిన వారిపై కేసు నమోదు**

**టౌన్ ఏసిపి రమణమూర్తి**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాలు, ఆక్రమణలకు పాల్పడిన వ్యక్తులపై శుక్రవారం కానాపురం హవేలీ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు. కల్తీ ఎర్రయ్య, అలియాస్ ఎర్రబాబు ను అరెస్టు చేసి కోర్టుకు తరలించడమైనది తెలిపారు. ఈ ఘటనల్లో తాళ్లూరి కృష్ణ, మంకిడి కల్తీ రామచంద్రయ్య కొప్పెర వెంకన్న పాస్టర్ బాబురావు దండ లింగస్వామి దండ లింగయ్య వీరన్న కుంజ కృష్ణ, కొట్టే బస్సు యాదేల్లి శ్రీను చలం చంద్రమోహన్ లక్ష్మాచారి ముత్తయ్యలు ముఠాలుగా ఏర్పడి పాము ఓపిడిఆర్ సభ్యులమని అమాయకులను నమ్మించి రూ 50 వేలు, లక్ష రూపాయలకు స్థలాలు ఇస్తామంటూ వారి వద్ద నుండి వసూళ్లకు పాల్పడ్డారని పేదలను మోసం చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తామని ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి తెలిపారు.

## అన్నారుగూడెంలో కన్నుల పండుగగా సాయిబాబా పల్లకీ సేవ

తల్లాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో శ్రీ షిర్డి సాయిబాబ దేవాలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం పల్లకీ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో పల్లకీ సేవా కార్యక్రమం కన్నుల పండుగగా గ్రామ పురవీధులలో నిర్వహించారు. ఒకప్పుడు పల్లకీ సేవ ఊరేగింపు కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులతో పాటు కోలట దళాలతో అబ్బురపరిచిన సన్నివేశాలు దివంగత దిరిశాల భద్రయ్య మరణానంతరం కనుమరగయ్యాయని చెప్పవచ్చు. ఏది ఏమైనా దిరిశాల భద్రయ్య లేని లోటు సాయిబాబా వార్షికోత్సవ కార్యక్రమంలో కొట్టొచ్చినట్లు కనబడుతోంది. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్, దుగ్గినేని గోపయ్య, నున్నా సాందీపులు, పూనాటి సత్యం, ఆపద రామారావు, రాయల వెంకటేశ్వరరావు, పాపినేని మధు, మారెళ్ళ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి తుమ్మలపల్లి సత్యావతి పల్లకీ సేవలో పాల్గొన్నారు.



## మండల ప్రధాన సమస్యలను సమావేశంలో ప్రస్తావన

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి**

**పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత**

కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం చేసే క్రమంలో అర్హులైన ప్రతి కుటుంబానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు తగినంతగా ప్రాధాన్యత కల్పించాలని మండల ప్రధాన సమస్యలను దిశ కమిటీ సభ్యులు. సింగరేణి మండల పోలంపల్లి గ్రామ సర్పంచ్ హేమలత.తెలిపారు. కారేపల్లి లో శుక్రవారం మాట్లాడుతూ పోచారం నుండి చర్లపల్లి వరకు రైల్వే లైన్ భూసేకరణలో 12 మీటర్లకు బదులుగా 18 మీటర్లు భూమి తీసుకుంటున్నారు. 12 మీటర్లకు మాత్రమే పరిహారం ఇచ్చి, అదనంగా 6 మీటర్ల భూమిని ఎటువంటి నష్టపరిహారం లేకుండా తీసుకోవడం రైతులకు అన్యాయం. చేయడమేనని తీసుకున్న ప్రతి అంగుళం భూమికి సరైన పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కారేపల్లి మెయిన్ రోడ్డుపై రైల్వే గేటు తరచుగా మూసివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అత్యవసర పరిస్థితుల్లో కూడా రాకపోకలు నిలిచిపోతున్నా తెలిపారు. అక్కడ రైల్వే గేటు స్థానంలో అండర్ బ్రిడ్జి లేదా వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారుబ్రిటిష్ కాలం నాటి ఖమ్మం జిల్లాలోని కారేపల్లి రైల్వే జంక్షన్‌లో కనీస సౌకర్యాలు లేవు. తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సంబంధిత శాఖలను ఆదేశించాలన్నారు.వలిగొండ నుండి భద్రాచలం హైవే నెంబర్ 930 రోడ్డు నిర్మాణం కోసం రైతుల భూములు సేకరిస్తున్నాసరైన ధర నిర్ణయించకుండా, రైతులను ఒత్తిడి చేయడం జరుగుతోంది అన్నారు.. రైతులకు న్యాయమైన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం నిర్ణయించి, గౌరవప్రదంగా చెల్లింపులు జరగాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.సింగరేణి మండలంలో అతిపెద్ద రెవెన్యూ గ్రామమైన ఉసిరికాయలపల్లిలో 10 పడకల పబ్లిక్ హెల్త్ సెంటర్ నిర్మాణం అత్యవసరం. సమీప ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలం పల్లి చెరువులో మత్స్యకార సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఇతరులు చేపలు పడుతున్నట్లు సమాచారం ఉందని. దీనిపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారుసింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధి కోసం డీఎం ఎఫ్ టి నిధులతో300 సోలార్ లైట్స్ ఏర్పాటుమినరల్ వాటర్ ప్లాంట్ స్థాపనసీసీ రోడ్ల నిర్మాణంపోలం పల్లి తండలో మౌలిక వసతులుకోటిలింగాల శివాలయం ప్రాంగణంలో ప్రహరీ గోడ, సోలార్ లైట్స్, స్నానపు గదులు, మరుగుదొడ్లు నిర్మాణం పూర్తి చేయాలన్నారు.మాదరం డోలమైట్ నిధులు మంగలి తండ, కొత్తా తండ, మాదరం, గుంపెల్ల గూడెం గ్రామ పంచాయతీ లకు ప్రాముఖ్యత ఇచ్చి అభివృద్ధికి సహకరించాలన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇట్టి గ్రామ పంచాయతీ లకు కేటాయించిన నిధుల వివరాలు చెప్పాలని కోరారు. కొత్తగా మంజూరైన భాగ్యనగర్ నుండి పోలం పల్లి మీదుగా ఇల్లందు వెళ్లే రహదారి నిర్మాణంలో అదనంగా మరో రెండు వంతెనల నిర్మాణం అత్యవసరం. వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. ప్రజల రవాణా సౌకర్యం దృష్ట్యా ఈ వంతెనలు వెంటనే మంజూరు చేయాలన్నారు.అలాగే, మోకాళ్ళ గుంపు నుండి కోటిలింగాల వరకు మంజూరైన రహదారి పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. ఇప్పటికే పరిపాలనా అనుమతులు ఉన్నప్పటికీ ఆలస్యం జరుగుతోంది. వెంటనే పనులు ప్రారంభించేలా సంబంధిత శాఖలను ఆదేశించాలని కోరారు

## కుమ్మెర బాధితులకు న్యాయం చేయాలిబీసీ జెఏసి

రేగొండ ఫిబ్రవరి 27

కుమ్మెర బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని బీసీ జేఏసీ మండల చైర్మన్ పట్టెం శంకర్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కుమ్మెర ఘటనలో మృతి చెందిన రెండు నెలల పాప ఆత్మకు శాంతి చేకూరాలని మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కుల అహంకారంతో రెండు నెలల పాపను కాలుతో తన్ని హత్య చేసిన బాధితులను వెంటనే అరెస్టు చేసి శిక్షి ంచాలని ఆయన కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జెఏసి రేగొండ టౌన్ అధ్యక్షులు ఎంజాల అనిల్, బీసీ జేఏసీ మండల యువజన అధ్యక్షులు కోమరాజు భాస్కర్, ఇన్స్పైర్ యూత్ అధ్యక్షులు మాడగాని నరేష్ గౌడ్, నాయకులు పున్నం సాయి, జలంధర్, విజయ్, జయంత్, సంపత్, తరుణ్, మహేందర్, మహిళలు పాల్గొన్నారు.




## నిబంధనలతో పేదలు ఉపాధికి దూరం

**పట్టణాలకు వలస బాట పడుతున్న పేదలు**

**ఓపెన్ పోరంలో వ్యకాస నేత కొండెబోయిన నాగేశ్వరరావు**

కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాత వార్త :



కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టంలో తీసుకవచ్చిన మార్పులతో పేదలు ఉపాధికి దూరం అవుతున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఉపాధి హామీ ఓపెన్ ఫోరం జరిగింది. దీనిలో ఆడిషనల్ డీఆర్‌డీవో బీ.శ్రీదేవి, ఎంపీడివో పీ.శ్రీనివాసరావు, ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, క్వాలీటి కంట్రోల్ అధికారి వీరయ్య పాల్గొన్న ఈ ఫోరంలో వ్యకాస నేత కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఓపెన్ పోరం ను గదిలో పెట్టటంపై ఆక్షేపించారు. దానిని వెంటనే బహిరంగ ప్రదేశంలో పెట్టాలని డిమాండ్ చేయటంతో అధికారులు ఎంపీడీవో కార్యాలయ అవరణంలో టెంట్లు వేసి సమావేశాన్ని నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ను వీబిజీరామ్‌జీ గా మార్పు చేసిన కేంద్రప్రభుత్వం ఉపాధి పనులలో అనేక న్యింధనలు తీసుకవచ్చిందని వ్యకాస నేత సమావేశం దష్టికి తీసుకవచ్చారు. రోజు కూలీ పెంచకుండా రెండు విడుతల ఫోటోలతో మస్టర్, కొలతల ప్రకారం కూలీ చెల్లింపులతో ఉపాధీ పనులు గిట్టుబాటు కాక పేదలు పనులకు విముఖుత చూపుతూ పట్టణాలకు వలస బాట పడుతున్నారన్నారు. ఓపెన్ ఫోరంలో వెలుగులోకి వచ్చిన అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎనఆరఈజీఎస్ చట్టాన్ని యాధాతథంగా అమలు చేయాలని, ఉపాధి హామీలో ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలన్నారు పాతగా పని చేస్తున్న మేట్లను యధాతధంగా కొనసాగించాలని రాజకీయ ప్రజాప్రతినిధుల అధికారుల ఒత్తిడి తగ్గించాలా అన్నారు.పని ప్రదేశంలో టెంట్ మంచినీటి సౌకర్యం. మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. నివాస ప్రాంతాలకు దూరం ఉన్న ప్రదేశాలకు వెళ్లటానికి కూలీలు అవస్థలు పడుతున్నారని వారికి ప్రయాణ చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరి 200 రోజుల పని కల్పించటంతో పాటు రోజు కూలీ కొలతలో సంబంధం లేకుండా రూ.600 ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉపాధీ హామీ నుండి చెల్లించే రూ.60వేలను లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యేలా చర్యలుతీసుకోవాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, వ్యకాస మండల అధ్యక్షు కార్యదర్శులు వై.రవికుమార్, కేసగాని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మైనారిటీ యువతి యువకులు స్వయం ఉపాధి పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి,వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ ప్రధాన అనుచరుడు షేక్ షబ్బీర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రెండు ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎండి ముజహిద్ ఓ ప్రకటనలో తెలిపారని అర్హులైన మైనారిటీ సోదరులు ఈ యొక్క అవకాశాన్ని మార్చి 1వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన వారికి ఎలక్ట్రిక్ స్కూటర్లు తురక కాశ ముస్లింలకు టూల్ కిట్లు జనరేటర్ల కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులను సర్టిఫికేట్లు అందజేత**

**- ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం,ప్రభాతవార్త :



నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు జీవితంలో స్థిర పడటానికి ఉన్న ఊరిలోనే కాకుండా తప్పనిసరిగా బయట ప్రపంచంలో అడుగులు వేయడానికి ఐటీడీఏ వైటిసిలో 60 రోజులపాటు డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ మరియు డాటా ఎంట్రీ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతి యువకులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించు కోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతీ యువకులకు సూచించారు.శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో డాటా ఎంట్రీ, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న గిరిజన యువతి యువకులకు తన ఛాంబర్ లో శిక్షణ సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా యువతీ యువకులకు కొన్ని సూచనలు ఇస్తూ ప్రస్తుతం మారుతున్న కాలాన్ని బట్టి రైతులు కూడా వివిధ పద్ధతులలో వ్యవసాయం చేసుకుంటున్నారని, అందుకు తగ్గట్టు డ్రోన్ శిక్షణ తీసుకున్న యువతీ యువకులు డ్రోన్ ద్వారా వ్యవసాయానికి కలిగే ప్రయోజనాల గురించి



రైతులకు తెలియజేయాలని అన్నారు. డ్రోన్ మరియు డాటా ఎంట్రీ శిక్షణ తీసుకున్న యువతీ యువకులకు ప్రభుత్వ రంగ సంస్థలైన ఆరాధ్య ప్రైవేట్ లిమిటెడ్ భువనగిరి, ఎడిలిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు, రైట్ ఇన్ఫర్మేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాదు వారు ఉచిత భోజన వసతితో పాటు నెలకు 15 వేల రూపాయల వేతనముతో ఉద్యోగ అవకాశాలు కల్పించినందున,15 మంది యువతీ యువకులు ఆ సంస్థలలో పనిచేయడానికి ముందుకు వచ్చినదుకు వారిని అభినందిస్తూ అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎక్కువ శాతం వ్యవసాయానికి సంబంధించిన పంట పొలాలలోనే మీయొక్క పనులు ఉంటున్నందున రైతులతో మమేకమై వారికి నచ్చిన పద్ధతిలో విధులు నిర్వహిస్తే తప్పనిసరిగా మీ భవిష్యత్తును మీరు బాగు చేసుకున్న వారు అవుతారని అన్నారు. భవిష్యత్తులో గిరిజన యువతి యువకులు సొంతంగా చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకొని ఉపాధి అవకాశాలు పొందడానికి ఐ టి డి ఏ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, డేటా ప్రో కంప్యూటర్ మేనేజర్ గోపీనాథ్, ఐటీ ట్రైనర్ సులోచన, సాఫ్టిక్ స్కిల్ ట్రైనర్ అరుణ, మొబలైజర్ రాహుల్, సమ్మయ్య మరియు గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్పీఎఫ్ సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ పురోగతిపై సమీక్ష

**-సంతృప్తి వ్యక్తం చేసిన 141 బెటాలియన్ కమాండెంట్ రితేష్ ఠాకూర్**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) 141 బెటాలియన్ కమాండెంట్ రితేష్‌ఠాకూర్,అధికారులు శుక్రవారం విన్‌సాఫ్ట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌ను సందర్శించారు. సీఆర్‌పీఎఫ్ సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభమైన సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ పురోగతిని సమీక్షి ంచారు.గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులలో డిజిటల్ సాక్షరత పెరగడంలో ఈ కార్యక్రమం సాధించిన అద్భుత ఫలితాలపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచిత ప్రాథమిక కంప్యూటర్ శిక్షణ, నైపుణ్య అభివృద్ధి వర్క్‌షాప్‌లు, విద్యా సామాగ్రి వితరణ ద్వారా పాల్గొన్నవారిలో గణనీయమైన పురోగతి



కనిపించింది. సమాజ సాధికారతకు దోహదపడే ఈ కార్యక్రమం దేశ నిర్మాణంలో ముఖ్య భూమిక వహిస్తుందని కమాండెంట్ ప్రశంసించారు.

# ఎరివ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్ష

భద్రాచలం,ప్రభాతవార్త :

జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు చేపట్టిన ఎరివ్ అలైవ్ క్యాంపెయిన్ -2026 కార్యక్రమంలో పోలీసు శాఖ స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో ఆటో డ్రైవర్‌లకు ఉచిత నేత్ర వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ హాజరై కార్యక్రమాన్ని పరిశీలించి కంటి




వైద్యపరీక్షలు చేసుకున్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్‌లకు రోడ్డు భద్రతా నియమాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంఘం వెంకటపుల్లయ్య, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, పట్టణ



ఎస్సైలు స్వప్న, సతీష్, రామకృష్ణ, శ్యామ్‌ప్రసాద్, లయన్స్ క్లబ్ భద్రాచలం అధ్యక్షురాలు కమల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కి ఘన సన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో శుక్రవారం బూర్గంపహాడ్ ఎంపీడీవో జమలారెడ్డి ని కృష్ణసాగర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ భూక్యా మోహన్ రావు , గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పాలకవర్గం సమిష్టి కృషి కీలక అని అన్నారు. అభివృద్ధిలో సర్పంచులకు సహకారం అందించాలని అన్నారు.అనంతరం ఉపసర్పంచ్ భూక్యా మోహన్ రావు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు



చేరవేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై "ప్రజావేదిక"

**దుమ్ముగూడెం . ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2024 25 సంవత్సరంలో దుమ్ముగూడెం మండలంలో జరిగిన పనులపై ఈనెల 28వ తేదీన దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయ ఆవరణ నందు 15వ విడత ప్రజావేదిక సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వివేక్ రామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈనెల 14 నుండి 27వ తేదీ వరకు మండలంలోని 37 గ్రామ పంచాయతీల పరిధిలో సామాజిక తనిఖీ జరిగిందని ఆ నివేదికలపై ప్రజావేదికలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు ఈ ప్రజా వేదిక కు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పథకం సిబ్బంది హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.




# రోడ్డు ప్రమాద బాధితునికి వసుధ ఆర్థిక సాయం

**-ఏఎస్పీ విక్రాంత్ కుమార్‌సింగ్ చేతుల మీదుగా చెక్కు అందజేత**

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :




రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయిన భద్రాచలం పట్టణానికి చెందిన లక్కోజు ప్రసాద్‌కు వసుధ ఫౌండేషన్ సభ్యులు ముందుక వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు.లక్కోజు ప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేని నేపథ్యంలో మిత్రులు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజును సంప్రదించారు. వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ తరుపున రూ.7వేలు ఆర్థిక సాయంగా చెక్కును భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బాధితుడి మిత్రుడు రాజుకు అందజేశారు.అనంతరం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని అన్నారు. అవసరమైన సమయంలో ముందుకు వచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కుటుంబ అండదండలు లేని లక్కోజు ప్రసాద్‌కు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చికిత్స ఖర్చులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు. దాతలు తన ఫోన్ పే నంబర్ 9989549634 ద్వారా సహాయం అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాలుడి వార్షిక కళ్యాణోత్సవం

భద్రాచలంకల్చరల్,ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని కళ్యాణ మండపం రోడ్డులో వేంచేసియున్న రుక్మిణి సత్యభామసమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో వార్షిక కళ్యాణ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంవత్సరం ప్రత్యేకంగా స్వామివారికి యాగశాల నిర్మాణం జరిగింది. ఉదయం 8 గంటలకు స్వామివారికి నవ కలిశాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు.. అనంతరం ప్రముఖులు, దేవాలయ కమిటీ సభ్యులు యాగశాల ప్రవేశం అత్యంత వైభవంగా నిర్వహించి సుదర్శన హోమం చేశారు.ఎంతోమంది భక్తులు పాల్గొని తమ యొక్క ఆనందాన్ని వెలిబుచ్చారు. సాయంత్రం ఐదు గంటలకు స్వామివారికి విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం కళ్యాణోత్సవం ఎంతో వైభవంగా జరిగింది.



అర్చక స్వాములు కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించి పాల్గొన్నవారికి ఆశీర్వచనాలు తెలియజేశారు.

# రైల్వే ఉద్యోగి పై గుర్తు తెలియని యువకుడు దాడి

**- తీవ్రంగా గాయపడిన ఉద్యోగిని**

**బోనకల్, ప్రభాతవార్త :**

స్థానిక రైల్వే స్టేషన్ లోనే రెండవ ఫ్లాట్ ఫామ్ పై విధులు నిర్వహిస్తున్న మహిళా రైల్వే ఉద్యోగినిపై గుర్తుతెలియని యువకుడు మార్బుల్ రాయితో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం రాత్రి 11 గంటల సమయంలో చోటుచేసుకుంది. బాధితురాలు మోర్ల నిరోష తెలిపిన వివరాల ప్రకారం.. బోనకల్ గ్రామానికి చెందిన మోర్ల నిరోష తన ఉద్యోగ విధులలో భాగంగా బుధవారం రాత్రి రైల్వే స్టేషన్ రెండో ఫ్లాట్ ఫామ్ పై విధులు నిర్వహిస్తుంది. అదే సమయంలో ట్రాక్ మెన్లు క్రాంతి, సాయి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అయితే ఓ గుర్తు తెలియని వ్యక్తి సుమారు ఐదు నిమిషాల పాటు వారి వెంటపడుతూ తాను కూడా పని చేస్తానని, తనకు కూడా పని ఇవ్వాలని అడుగుతూ వెంటపడ్డాడు. దీంతో సాయి, క్రాంతి అతన్ని మందలించారు. తర్వాత క్రాంతి, సాయి తమ విధుల సమయం ముగియడంతో ఇంటికి వెళ్లిపోయారు. నిరోషా మాత్రమే ఫ్లాట్ ఫామ్ పై ఉన్న విషయాన్ని గమనించిన వ్యక్తి మళ్ళీ వచ్చి ఆమెతో మాట్లాడే ప్రయత్నం చేశాడు. ఇక్కడ ఈ టైంలో ఎవరూ తిరగొద్దని మళ్ళీ మందలించింది. తరువాత అతను వెళ్లిపోయాడనుకుని భర్తతో ఫోన్ లో మాట్లాడుతుండగా ఒక్కసారిగా వచ్చి ప్లాట్ ఫామ్ పై ఉన్న మార్బుల్ రాయితో ఆమె తలపై బలంగా కొట్టాడు. తనను ఎవరో కొట్టారని వెంటనే రావాలంటూ భర్తకు ఫోన్ లో చెప్పింది. తీవ్ర రక్తసావంతో ఆమె ప్రాణ భయంతో కేకలు వేసింది. ఆమె అరుపులు విన్న స్టేషన్ లోని సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంతలో దుండగడు పరారయ్యాడు. అనంతరం నిరోషాను సహచర ఉద్యోగులు దగ్గర్లోని ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రికి రైల్వే పోలీసులు, జీఆర్పిఎఫ్ పోలీసులు వెళ్లి బాధితురాలుని సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తలకు బలమైన గాయాలు కావడంతో వైద్యులు నాలుగు కుట్లు వేశారు. ఆమె పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు ఖమ్మం రైల్వే పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్ లో ఇటువంటి సంఘటనలు ఏనాడు చోటు చేసుకోలేదు. ఈ సంఘటన రైల్వే అధికారులను తీవ్ర కలవరపాటికి గురిచేసింది. ఆ యువకుడి ఆచూకీ కోసం రైల్వే పోలీసులు వేట ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా ఆ యువకుడు బోనకల్లు మండల కేంద్రంలోని తిరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.






# మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కార్యక్రమం

**- విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ**

**- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీసుల పిలుపు**

ముదిగొండ ప్రభాతవార్త:



యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పోలీసు అధికారులు అన్నారు. ముదిగొండ మండలం మేడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు హరిత, అశోక్, కృష్ణ ప్రసాద్ విద్యార్థులతో సామూహిక ప్రతిజ్ఞ చేయించి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించారు. గుడుంబా, బెల్లం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం కుటుంబాలను ఆర్థికంగా, సామాజికంగా దెబ్బతీసి రోడ్డున పడే పరిస్థితులకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితేనే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా లేదా సేవించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుపల్లి జగన్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, కొత్తపల్లి నాగలక్ష్మి ౹, మాజీ సర్పంచ్ సామినేని రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ పంట లాభదాయకం

**- జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి మధుసూదన్..**

బోనకల్, ప్రభాతవార్త : మండలంలోని గోవిందాపురం( ఎల్ )నారాయణపురం గ్రామంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, సాగు పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే విధానాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించబడింది. కార్యక్రమానికి అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీనివాస్, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ రావు, గోవిందాపురం సర్పంచ్ మందా కరుణ, పట్టు పరిశ్రమ దీదీ ముత్యాలు, సహాయ వ్యవసాయ సంచలకుల శ్రీ విజయ చంద్ర, మధిర ఉద్యాన అధికారి విష్ణు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నవ్య, వెన్నెల, ముఖ్య అతిధిగా నెటఫిమ్ డ్రిప్ అగ్రోనమిస్ట్ సుబ్బారావు మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. అశ్వారావుపేట ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటలో అనుసరించాల్సిన శాస్త్రీయ సాగు విధానాలపై వివరించారు. ముఖ్యంగా ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ మరియు గెలల కోత సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నదని, రాబోయే 30-40 సంవత్సరాలపాటు ఈ పంటకు స్థిరమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగుతో పాటు కూరగాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయిల్ పామ్, కూరగాయ మరియు సెరికల్చర్ పంటల సాగు ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని రైతులకు సూచించారు. ముఖ్య అతిధిగా నెటఫిమ్ డ్రిప్ అగ్రోనమిస్ట్ సుబ్బారావు మాట్లాడుతూ, డ్రిప్ వలన కలుగు లాభాలు, డ్రిప్ ద్వారా మొక్కల కు నీరు తోపాటు ఎరువులు ఏ విధంగా పంపించాలి, అలాగే డ్రిప్ నిర్వహణ ఏ విధంగా చూసుకోవాలి, అలాగే మొక్కలకు ఎరువులు మరియు పాటించవలసిన యాజమాన్యం పద్ధతులపై సలహాలు సూచనలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి పెరిగినట్లు అధికారులు తెలిపారు.





# “విద్యాబోధన మెరుగుపరచండి.. లేదంటే చర్యలు తప్పవు”

**- ముదిగొండ ఎంఈఓ రమణయ్యపై అదనపు కలెక్టర్**

**శ్రీజ ఆగ్రహం**

**ముదిగొండ ప్రభాతవార్త :** ముదిగొండ మండల ఎంఈఓ రమణయ్యపై



అదనపు కలెక్టర్ శ్రీజ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాఘవాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు భవిత (దివ్యాంగుల) కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా పాఠశాలల పనితీరు, నిధుల వినియోగంపై అసంతృప్తి వ్యక్తం చేశారు."తమాషానా.. ఎన్నేళ్లుగా ఎంఈఓగా చేస్తున్నావ్ పాఠశాలలకు నిధులు వస్తున్నాయి. వాటిని దేనికి వినియోగించాలో అవగాహన లేకపోతే ఎలా?" అంటూ ప్రశ్నించారు. ఐదుగురు సిబ్బంది ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య పెంచలేకపోవడం, సరైన విధంగా చదువు నేర్పలేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు."మన పిల్లల్ని ఇలానే చూస్తున్నామా? ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థుల భవిష్యత్తు ఏమవుతుంది? వాళ్లు అలానే ఉండిపోవాలా?" అంటూ అధికారులను నిలదీశారు. పాఠశాలలకు వచ్చే నిధుల వినియోగంపై ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని ఎంఈఓ రమణయ్యకు సూచించారు. తాను మళ్లీ సందర్శించే సమయానికి పాఠశాలల్లో విద్యాబోధన మెరుగ్గా ఉండాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నందున ప్రజాప్రతినిధులు దగ్గరుండి పనులు చేయించుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను తరచుగా సందర్శించి ఉపాధ్యాయుల పనితీరును తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో ఉన్న భవిత (దివ్యాంగుల) విద్యార్థులకు సంబంధించిన కార్యక్రమాలకు సర్పంచులు సహకరించాలని ఆదేశించారు.



# బిఆర్ఎస్ నాయకులు 15 మందిపై కేసు నమోదు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:** ఆనందాపురం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, ఆనందపురం సర్పంచ్ ముర్రం సమ్మయ్య, ఉపసర్పంచ్ దేవనబోయిన మహేష్, కాట్రాజు కొండలరావు ముత్యాల నరసింహారావు మరో పదిమందిపై అశ్వాపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అదే గ్రామానికి చెందిన ఊస అనిల్ కుమార్ తనను దూషిస్తూ దౌర్జన్యం చేసి బెదిరించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి...



రుద్రంపూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: సింగరేణి యాజమాన్యం 5ఇంక్లైన్, మాయాబజార్ ప్రభావిత ప్రాంతాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పిందని, కానీ తమకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని గ్రామస్తులు ఆరోపించారు. శుక్రవారం తహసీల్దార్ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. సీఎస్ఆర్ నిధులు, అర్హులైన వారికి ఇంటి స్థలం ఇళ్ల పట్టా, డీఎల్ఆర్ ఉద్యోగ అవకాశాలు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు సదుపాయం, స్ట్రీట్ లైట్లు తదితర సమస్యలు తక్షణమే పరిష్కరించాలని చుంచుపల్లి తాసిల్దార్ ను కోరడం జరిగింది. ఈ విషయాలపై సానుకూలంగా స్పందించి సదరు సింగరేణి అధికారులు, ఉన్న అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

## ఏఐటీయూసీతోనే కార్మిక హక్కులకు రక్షణ

### - ఏరియా వర్క్ షాప్‌లో గేట్ మీటింగ్



రుద్రంపూర్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో గేట్ మీటింగ్ ను శుక్రవారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య పాల్గొనగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం స్ట్రక్చర్ మీటింగ్ చైర్మన్ స్థాయిలో గుర్తింపు కార్మిక సంఘం గా తమ యూనియన్ చర్చలు జరిపి అనేక హక్కులు సాధించామని తెలిపారు. ట్రేడ్స్మన్ మరియు మైనింగ్ స్టాఫ్ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ఫిట్ అయితే సర్ఫేస్ లో వారిని జనరల్ మజ్దూర్ లు గా మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించి వారికి ఆర్థిక నష్టం జరగకుండ వారి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ అటువంటి టెక్నీషియన్ మరియు మైనింగ్ స్టాఫ్ ఉద్యోగులకు నేడు సర్ఫేస్ లో కూడా సుటబుల్ జాబ్ ఇప్పించామని తెలిపారు. అందులో భాగంగా అనారోగ్య కారణాల వల్ల వెల్డర్ గా మెడికల్ అన్ఫిట్ అయి జనరల్ మజ్దూర్ గా డిప్రోమోట్ చేయబడి ఏరియా వర్క్ షాప్ లో పని చేస్తున్న జాన్సన్ అనే కార్మికుడి తిరిగి వెల్డర్ గా డెసిగ్నేషన్ ఇప్పించిన ఘనత తమ యూనియన్ సాధించిన విజయమని అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆఫీస్ బేరర్ సందెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ... కార్మిక సమస్యల పరిష్కారం కొరకు తమ యూనియన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని తెలిపారు. అధికారం ఉన్న లేకపోయినా కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించేది ఏఐటీయూసీ ఎర్రజెండానేనని ఆయన అన్నారు. పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్ షాప్ లోని పలు సమస్యల మీద మాట్లాడుతూ ఏరియా వర్క్ షాప్ లో క్లర్క్ ల ఖాళీలను భర్తీ చేయాలని, ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని కార్మికులు వడదెబ్బకు గురి కాకుండా మజ్జిగ ప్యాకెట్ లు ఇవ్వాలని, సెక్షన్ లలో కూలర్ లు ఏర్పాటు చేయాలని, తీవ్ర అనారోగ్య కారణాల వల్ల మెడికల్ బోర్డుకు పెట్టుకునే కార్మికులకు సర్వీస్ తో సంబంధం లేకుండా వారిని మెడికల్ బోర్డు కు అనుమతించి కారుణ్య నియామకాల ద్వారా వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర సమస్యల మీద వర్క్ షాప్ డి జి ఎం క్రిస్టోఫర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన డి జి ఎం క్రిస్టోఫర్ పై అధికారులకు మెమోరాండం పంపించి సమస్యల పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ గుమ్మడి వీరయ్య పిట్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్,గుమ్మడి మురళి, కరుణాకర్, మెంగనిరోషన్, సత్యనారాయణ, సముద్రాల శ్రీనివాస్, జాన్సన్,జి వి ఎల్, శ్రీనివాస్, హరీష్,కళ్యాణ్, కిరణ్ కుమార్, నలిగంటి శ్రీనివాస్,రాజయ్య,బాలరాజు, కస్తూరి రమేష్,సత్యనారాయణ,మెంఘని అశోక్, బొజ్జ వెంకటస్వామి, నరేందర్, టి ఆర్ ఎస్ రాజు,రమేష్,చంద్రశేఖర్, అత్తార్ పాషా,కిరణ్ కుమార్, ఉమా స్పందన, వాసంతిక, భూపతి రమణ, వెంకటేశ్వర్లు, నరేష్, రామ్ ధని,ప్రవీణ్,పరశురాములు, ముజాహిద్దీన్,చంద్రశేఖర్, అశోక్, అయిమోన్స్, గౌస్,మహేష్, రమేష్,కిషన్,జయరాజు, యేసురత్నం, తుమ్మల శ్రీనివాస్, సందు మహేశ్వర రావు, స్వామి, అంకుష్, సురేష్, ఈశ్వర్ రావు,కిరణ్, అజ్గర్ అలీ,బాబాదిన్,జయరాజు, శామ్యూల్ సుధాకర్, రియాజ్, అల్తాఫ్, శ్రీహరి పరశురాములు, కనకయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలి

### - ఏఐటియుసి రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య



కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: నగరపాలక సంస్థల పరిధిలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు బి కేటగిరి వేతనాలను చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని బిల్డింగ్ ఆఫీస్ తో పాటు వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కంటార్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మున్సిపాలిటీలను అప్గ్రేడ్ చేస్తూ కార్పొరేషన్లుగా మార్పు చేసిన నేపథ్యంలో కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజల అవసరాల నేపథ్యంలో పెరిగిన ఖర్చులను దృష్టిలో పెట్టుకొని సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న సీ కేటగిరి వేతనాలు స్థానంలో బి కేటగిరి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా విడుదల చేసిన కనీస వేతనాల జీవోలో పేర్కొన్నట్లుగా ఏ బి సి గా విభజించిన కేటగిరీలలో ప్రస్తుతం కార్పొరేషన్ గా కొత్తగూడెం మున్సిపాలిటీ ఏర్పడినందున తక్షణమే బి కేటగిరి వేతనాలు చెల్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం సానుకూలంగా ముందుకు రావాలని,లేబర్ అధికారులు దీనిపై చర్యలు తీసుకొని అమలకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కె నరసింహా, వినోద, అనసూర్య, శాంత, లక్ష్మి ్మ, సంజీవరావు, రమణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మోక్ష వెంకటేశ్వర ఆలయానికి గో దానం...

### - లేగ దూడను అందజేసిన బంజారా సంఘాల జేఏసీ





పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: పాల్వంచ గుడి పాడు (రామచంద్ర పురం) పరిధిలో కాకతీయుల కాలం నాటి పురాతన ఆలయ నిర్మాణం ప్రతిష్ట సందర్భంగా ఆలయ గోశాలకు గోవును వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్, రమేష్ రాథోడ్, గణేష్ మహారాజ్, బాబులాల్ నాయక్, బాలకృష్ణ, కేశవ్ నాయక్, కాన్షిరాం నాయక్ గుగులోత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో, డోలు సన్నాయి తో ఆలయానికి చేరారు. ఆలయ పునః నిర్మాణ దాత శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి (యన్ఎస్ఆర్ )కి అందజేశారు. అనంతరం సురేష్ రెడ్డి మాట్లాడుతూ... ఈ ఆలయం తో పాటు ఇక్కడే హాతీరం, శ్రీ బాలాజీ పాచిక ఆడిన విగ్రహంతో పాటు, మంచి ఆశ్రమం కూడా నెలకొల్పుతానని తెలిపినట్లు రమేష్ రాథోడ్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సంత్ సాధువు లు గణేష్ మహారాజ్, బాధ్యా సాధువు, బాలు సాధువు, రమేష్ సాధువు, శంకర్ సాధువు, రామ్ ఫల్ సాధువు, సంపత్ సాధువు భూక్య హుస్సేన్ నాయక్, ప్రవీణ్, సురేష్, సునావత్ కేసులాల్,తేజావత్ వెంకట్ నాయక్, వినోద్ నాయక్,చంద్రకళ బాయి, లలిత బాయి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ప్రశాంతంగా ఇంగ్లీష్ పేపర్-I పరీక్ష నిర్వహణ...

- 9,042 మంది హాజరు...
- 442 మంది గైర్హాజరు....
- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల భాగంగా శుక్రవారం నిర్వహించిన ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. జనరల్ విభాగంలో 7,612 మంది, వృత్తి విద్య విభాగంలో 1,872 మంది కలిపి మొత్తం 9,484 మంది విద్యార్థులు ఉండగా, అందులో జనరల్ విభాగంలో 7,365 మంది, వృత్తి విద్య విభాగంలో 1,677 మంది కలిపి మొత్తం 9,042 మంది విద్యార్థులు హాజరైనట్లు వివరించారు. జనరల్ విభాగంలో 247 మంది, వృత్తి విద్య విభాగంలో 195 మంది కలిపి మొత్తం 442 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. ప్రశ్నాపత్రాల పంపిణీ, పర్యవేక్షణ, భద్రతా ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

## కమనీయం... రమణీయం.. శ్రీవారి కళ్యాణం...

- కనులారా చూసి తరించిన భక్తజనం...
- పులకించిన కార్మిక ప్రాంతం...
- పూజలు చేసిన ఏరియా జీఎం షాలేం రాజు, మేయర్ గణేష్

చుంచుపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: వెంకటేష్ ఖని పంచాయతీ పరిధిలోని సెవెన్ ఇంక్లైన్ గుట్టపై ఘనంగా శ్రీ భూనీల సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కళ్యాణ క్రతువు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఉదయం వేళ నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి దర్శనం పొందారు. వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పుష్పాలతో గుట్ట ప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేశారు. కళ్యాణ వేడుకల సందర్భంగా మంగళ వాయిద్యాలు మారుమోగి భక్తుల్లో భక్తి భావాన్ని మరింత పెంచాయి. నాదస్వరాలు, తాళాలు, డోలు వాయిద్యాల శుభ నాదం మధ్య స్వామివారి కళ్యాణం వైభవంగా కొనసాగింది. కళ్యాణ సమయంలో అర్చకులు స్వామివారి దివ్య గుణాలను, కళ్యాణ మహిమలను వివరించారు. కళ్యాణానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు, యువకులు, మహిళలు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకతో సెవెన్ ఇంక్లైన్ గుట్ట ప్రాంతం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడింది. భక్తుల సమక్షంలో జరిగిన ఈ శ్రీ వేంకటేశ్వర కళ్యాణం గ్రామ ప్రజల్లో భక్తి, ఐక్యత భావాలను మరింత బలపరిచింది ఈ కళ్యాణం అర్చకులు విజ్ఞాచారి, ఉదయాచారి శశికిరణ్, గిరిధర చారి పూజారుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణ జరగగా. ఈ కళ్యాణం గని మేనేజర్ ప్రసాద్ కమిటీ మెంబర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ గణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# జర్నలిస్ట్ రఘుపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లో కంప్లైంట్

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 27(ప్రభాతవార్త):**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ తొలివెలుగు రఘు పై చర్యలు తీసుకోవాల్సిందిగా రఘునాథపాలెం మండల కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు శుక్రవారం రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్లో సిఐ కి ఫిర్యాదు చేశారు. గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై రఘు చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుపుతూ రఘునాథపాలెం మండలం సిఐకి కాంగ్రెస్ నాయకులు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో



రఘునాథపాలెం మండలం సీనియర్ నాయకులు మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.




# ఖురాన్‌తోనే క్రమశిక్షణ అలవడుతుంది

## - ఇస్లాం పండితుడు అబ్దుల్ ఖవీ

**ఖమ్మం,ఫిబ్రవరి,27, ప్రభాతవార్త :**

పవిత్ర ఖురాన్ గ్రంథం మనిషి పరిపూర్ణ జీవన విధానానికి దిక్సూచి వంటిదని, దాన్ని చదివి ఎవరైతే అమలు చేస్తారో వారి జీవితంలో చక్కని క్రమశిక్షణ అలవడుతుందని ప్రముఖ ఇస్లాం ఆధ్యాత్మిక పండితుడు మహ్మద్ అబ్దుల్ ఖవి అన్నారు. అందుకే ప్రతి ఒక్క ముస్లిం ఖురాన్ గ్రంధాన్ని ప్రేమించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. నగర శివారు గొల్లగూడెం లోని తాలిముల్ ఇస్లాం మదర్సాలో రంజాన్ మాస తొమ్మిది రోజుల్లో తరవిహ్ నమాజ్ నందు ఖురాన్ పఠనం పూర్తయిన సందర్భంగా ఖత్మే ఖురాన్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్సా ఆవరణలోని మసీదు ప్రాంగణంలో ఆధ్యాత్మిక సభ జరిగింది. ఈ సభ కు ముఖ్య అతిధిగా విచ్చేసిన అబ్దుల్ ఖవి మాట్లాడుతూ.. ఎంత పెద్ద బాధల్లో ఉన్న వ్యక్తి అయినా.. కొద్దిసేపు ఖురాన్ చదివితే మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అంతటి గొప్ప శక్తి ఉన్న గ్రంధం ఖురాన్ ను.. రంజాన్ మాసం లో ప్రత్యేకంగా రోజుకొకసారైన చదవడం





అలవార్చుకోవాలని సూచించారు. తరావిహ్ నమాజ్ రంజాన్ నెలంతా చదవాల్సిందేనని.. దానికి ఎటువంటి మినహాయింపు ఉండదనే విషయం గ్రహించాలని అబ్దుల్ ఖవి సూచించారు. ఖత్మే ఖురాన్ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్ధన చేశారు. అనంతరం మదర్సా ట్రస్ట్ సభ్యులు అబ్దుల్ ఖవి ని శాలువతో ఘనంగా సత్కరించారు. మదర్సా నిర్వాహకుడు ముఫ్తి అబ్దుల్ రవూఫ్ ఖాన్, ముఫ్తి జలాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నగర ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల నివారణ: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా పోలీసుశాఖ రూపొందించిన ˇఅరైవ్.. అలైవ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రియదర్శని ఇంజనీరింగ్ కాలేజ్ లో విద్యార్థులకు, ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదల్లో గాయపడిన వారు కుటుంబ పోషణకు పడుతున్న ఇబ్బందులు,అనుభవాలను బాధితులు పంచుకున్నారు. విద్యార్థులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్లు, లారీ యూనియన్లు,కళాశాల అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సురక్షితంగా గమ్యానికి నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని



పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ముందున్న వాహనం లేదా ఆగి ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, డ్రైవర్లు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని, వాన కాలం, చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన కీలక జాగ్రత్తలు, పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో జగదీశ్, ఏసీపీలు తిరుపతి రెడ్డి, రమణమూర్తి, శ్రీనివాసులు,కాలేజ్ చైర్మన్ నవీన్ సిఐలు మురళి, రాజు, సంజీవ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# కేటీఆర్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

## – భూదాన్ భూముల విషయంలో రాజకీయం మంచిదికాదు

## – మాజీ ఎమ్మెల్సీ బాలసాని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్ కమర్తపు మురళీ, సాదు రమేష్ రెడ్డి

**ఖమ్మం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



వెలుగుమట్ల భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సాదు రమేష్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తల ఒక మాట మాట్లాడుతున్నారని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.జిల్లా మంత్రులను మూర్ఖులంటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు..గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించబోతుందని,జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అర్హత ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని వారు స్పష్టం చేశారు..ప్రతిపక్షలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, మూడుముంతల గంగరాజు యాదవ్ బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెలుగుమట్లకు ఈటెల రాజేందర్ రాక

## – వెలుగుమట్ల బాధితులను పరామర్శించనున్న ఈటెల

**ఖమ్మం ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



వెలుగుమట్ల భూబాధితులకు భరోసా కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజిగిరి లోకసభ సభ్యుడు ఈటెల రాజేందర్ నేడు శనివారం ఉదయం 11 గంటలకు ఖమ్మం రానున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఒక ప్రకటన లో తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా ఈటెల రాజేందర్ బాధితులతో ముఖాముఖి కానున్నారు. క్షేత్రస్థాయిలో బాధితులు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అడిగి తెలుసుకుంటారు. పార్టీ పక్షాన బాధితులకు అండగా ఉంటామని కొండంత ధైర్యాన్ని వారికి చట్టబద్ధంగా పూర్తి న్యాయం జరిగేలా అవసరమైన అన్ని వేదికలపైనా పోరాటానికి కట్టుబడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు కోటేశ్వరరావు బిజెపి శ్రేణులను కోరారు.

# బదిలీ పై వెళ్తున్న కార్యదర్శులకు సన్మానం

**అశ్వాపురం,ప్రభాతవార్త,పిబ్రవరి 27:**



అశ్వాపురం మండలంలో గత 4 సంవత్సరాలు గా గ్రామ పంచాయతీల కు సేవలు అందించి 317 జిఓ లో భాగంగా బదిలీపై వాళ్ళ సొంత జిల్లాలకు వెళ్తున్న అశ్వాపురం గ్రామ పంచాయతీ సెక్రటరీ డి.మల్లేశం, మొండికుంట పంచాయతీ కార్యదర్శి ఏ ప్రవీణ్ లకు ఎంపీడీవో ముత్యాలరావు యూ డి సి పద్మావతి,పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్‌గా పసుపులేటి నాసరయ్య ఎన్నిక

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 27(ప్రభాతవార్త):**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ గా పసుపులేటి నాసరయ్య ను ఎన్నికచేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ప్రకటించారు. ఈ సందర్భంగా పసుపులేటి నాసరయ్య స్పందిస్తూ నాకు ఈ పదవి ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ కి , రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వి. కృష్ణా రావు కి ప్రత్యేక ధన్యవాదాలను కృతజ్ఞతల ను తెలియ చేస్తున్నట్లు తెలిపారు. ఈ పదవిని ప్రకటించడం నాకు చాలా సంతోషంగా ఉందని,ఇకనుండి తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసం,వారికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయించడం కోసం ఉద్యమిస్తా నని అన్నారు.




## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

**- నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ సంకల్పం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:





అన్ని వర్గాల నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం కూనవరం గ్రామం లో నిర్మించిన ఇందిరమ్మ నూతన ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల ద్వారా పేద కుటుంబాల సొంత ఇంటి కల సాకారమవుతోందని అన్నారు. ప్రతి కుటుంబం సురక్షితమైన నివాసంలో ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. తొలుత లబ్ధిదారులు షేక్ యాకూబీ, ఎస్.కే. బీబీ, మర్రిశెట్టి లక్ష్మీ, తిరుపతమ్మ కుటుంబాల నూతన గృహాల్లో గృహప్రవేశ పూజల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు , ఆర్ఐ గోపి , హౌసింగ్ ఏఈ సంతోష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, కూనవరం సర్పంచ్ ఏనిక స్వేత , ఉప సర్పంచ్ కోటుం మనోజ్ , సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు , ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , శ్వేతన్, మానస , ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, పోలమూరి రాజు , జీవి , మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, వేముల స్వరూప, కనకలక్ష్మీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నిశాంత్ రావుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:



మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందించి ఉన్నత విద్యాభ్యాసం కోసం కాకతీయ మెడికల్ కళాశాలలో జనరల్ సర్జరీ విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవడానికి వెళ్లనున్న డాక్టర్ నిశాంత్ రావు ని వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు. మణుగూరు పీహెచ్ సీ లో శుక్రవారం డాక్టర్ నిశాంత్ రావుకు సహచర వైద్యులు, సిబ్బంది పూల గుచ్ఛం అందజేసి ఆయన సేవలు కొనియాడి భవిష్యత్ విద్యాభ్యాసం విజయవంతం కావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలి

- సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:



ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి, వారిని ఆదుకోవాలని గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని తెలంగాణ విద్యార్థి జేఏసీ మాజీ కన్వీనర్, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం మణుగూరులోని సీపీఐ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు తెలంగాణ ఉద్యమంలో అనేకమంది తమ జీవితాలు మారుతాయి అనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పోరాటాలకు దిగి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా అనేకమంది ఆందోళన నిర్వహించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత అధికారం చేపట్టిన టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమకారులను, అమరులైనటువంటి కుటుంబాల ఉద్యమకారులను గుర్తించడంలో విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన అమరులవీరుల కుటుంబాలను, ఉద్యమకారులను గుర్తించి, వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటామని, పింఛన్లు అందజేస్తామని, ఇంటి స్థలాలు అందజేస్తామని, ప్రభుత్వ పథకాలు ఇస్తామని, హామీ ఇచ్చిందన్నారు. హామీ ప్రకారం అమలు చేయాలని కోరారు.

## మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

మణుగూరు, ప్రభాత వార్త, ఫిబ్రవరి 27:




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో స్థానిక జీఎం ఆఫీస్ లోశుక్రవారం స్ట్రక్చర్ సమావేశంనిర్వహించినట్లు ఆయూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్ తెలిపారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మణుగూరు పీకేఓసి 4లో తీవ్ర డస్ట్ సమస్య ఉందని, డస్ట్ క్యాపులు కూడా అందుబాటులోలేవని, క్యాంటీన్ కమిటీ నియమించాలని, ప్రస్తుతం మణుగూరు సింగరేణి క్యాంటీ న్ లో టీ తయారీకి వాడుతున్న పాలపొడి బదులుగా స్వచ్ఛమైన పాలను వాడాలని, కేపీయూ జీ అండర్ గ్రౌండ్ మైన్ లో సూపర్వైజర్లకు, ఆఫీస్ స్టాఫ్ కి టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, మైన్ లో కార్మికులకు రెస్ట్ షెల్టర్ నిర్మించాలనిఅన్నారు. మణుగూరు ఏరియాలో గృహవినియోగానికి ఉపయోగించే గ్యాస్ సిలిండర్ల డెలివరీ సక్రమంగా జరగడం లేదని కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. కేపీయూజీ మైన్ లో పని స్థలాలు మెరుగుపరచాలని, వెంటిలేషన్ సమస్య పరిష్కరించాలని, ఎస్అండ్ పీసీ సిబ్బందికి యూనిఫామ్ అందజేయాలని, ఏరియాలోని భద్రాద్రి స్టేడియం గ్రౌండ్ నందు లైటింగ్ ఏర్పాటు చేయాలని, రానున్న వేసవికాలం దృష్టిలో ఉంచుకొని మజ్జిగ ప్యాకెట్లు, చల్లటి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల, మెడికల్ సౌకర్యాలు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. డస్టుతో ఓసి క్వారీ ఏరియాలలో, కేసీ హెచ్ పీ డిపార్ట్మెంట్ ఏరియాలలో కార్మికుల ఇబ్బంది పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ప్రస్తావించిన కార్మికుల సమస్యల పట్లయాజమాన్యం సానుకూలంగాస్పందించిందని అన్నారు. కార్మికుల రక్షణ, హక్కుల పరిరక్షణకు ఏఐటియుసి ఎల్లప్పుడూ చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో డీజీఎం (పర్సనల్) సలగల రమేష్ తో పాటు జీఎం కమిటీ మెంబర్లు మేకల ఈశ్వరరావు, ఆవుల నాగరాజు అన్ని డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హార్డ్ వేర్ షాప్‌ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** అశ్వాపురం మండల కేంద్రంలో శుక్రవారం కొమ్ముగూడెం వాస్తవ్యులు బొజ్జ కృష్ణ కు చెందిన శ్రీనివాస ఐరన్ అండ్ హార్డ్ వేర్ నూతన షాపును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ తుళ్ళూరు బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వాసు, కొర్లకుంట కోటేశ్వరరావు, వలబోజు మురళీకృష్ణ, మండేపూడి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్న జర్నలిస్ట్ కప్ పోటీలు

- అతిథులుగా హాజరైన తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎఫ్ఆర్ఓ తేజస్వి



**పినపాక ప్రభాతవార్త:** పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఎల్చి రెడ్డిపల్లి క్రికెట్ మైదానంలో జరుగుతున్న జర్నలిస్ట్ కప్ క్రికెట్ పోటీలు మూడో రోజు ఉత్కంఠ భరితంగా సాగాయి. మైదానంలో క్రీడాకారులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. మూడవ రోజు జరిగిన పోలీస్ వర్సెస్ బిటిపిఎస్ ఏఈ మ్యాచ్ లో ప్రతి బంతి ఉత్కంఠతను రేకెత్తించింది. ఇరుజట్ల మధ్య పోటీలో పోలీస్ జట్టు ఒక్క పరుగు తేడాతో విజయం సాధించింది. అనంతరం రెండో మ్యాచ్ లో ఫారెస్ట్ వర్సెస్ రెవిన్యూ జట్టు మధ్య జరిగిన మ్యాచ్ వారాహోరీగా సాగింది. ఈ మ్యాచ్లో ఫారెస్ట్ జట్టు విజయం సాధించింది. మూడో రోజు క్రికెట్ పోటీలకు అతిథులుగా పినపాక తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎఫ్ఆర్ఓ తేజస్వి హాజరై పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల, జర్నలిస్టులతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగరీత్యా నిత్యం హడావిడిగా ఉండే తమకు ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తీసుకు వచ్చిందని అన్నారు. తమ స్నేహితులతో చదువుకున్న రోజుల్లో ఆడిన ఆటలు గుర్తుకు వచ్చాయని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొనడం వలన అధికారులు ఒకరికొకరు పరిచయాలు పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రావు, సీనియర్ జర్నలిస్టులు బూరా శంకర్, బిల్లా నాగేందర్, ముక్కు మహేష్ రెడ్డి, కొంపెల్లి సంతోష్, దిలీప్ వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## పిల్లలకు మెరుగైన సేవలు అందించాలి

- సమన్వయంతో పని చేయాలి

- పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:



అంగన్‌వాడీ సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని, రోజువారీ నిర్వహణ సక్రమంగా ఉండాలని, నిధులను సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, కేంద్రాల నిర్వహణ, సేవల నాణ్యత, మౌలిక వసతుల స్థితిగతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో ), సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార మెనూ సక్రమంగా అందుతున్నదా లేదా అన్న అంశంపై సమగ్ర చర్చ జరిపారు. ఆయన మాట్లాడుతూఅంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతుల లోపాలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అలాగే అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను అడిగి తెలుసుకుని, లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందజేస్తే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన టీచర్లకు ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలను అందించే దిశగా చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు.

## వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయాలని వినతి



**ఇల్లందుఅర్బన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**
ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు 24 ఏరియాలో గల మున్సిపల్ వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయాలని శుక్రవారం 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్ మున్సిపల్ డిఈ కి వినతిపత్రం అందజేశారు. వాటర్ ట్యాంక్ నుంచి నీరు కారడం వల్ల ప్రక్కన నివసించే వారి ఇల్లు కూలే ప్రమాదం లేకపోలేదని వివరించారు. త్వరితగతిన వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయించాలని కోరారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణం వేడుకలో పాల్గొన్న హాథిరాం



**టేకులపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**
టేకులపల్లి మండలం గంగారం గ్రామపంచాయతీ సంపత్ నగర్ గ్రామంలో కొండపై వెలసిన గిరిజనుల బాల బాలాజీ కొండపల్లి గోపాల కిషన్ రజిత ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో స్వామివారి స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడింది ఈ కళ్యాణ మహోత్సవాన్ని పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుక ను తిలకించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హాతిరాం, గంగారం ఉపాధ్యాయులు జగన్, హరిలాల్, కస్నా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్ల తొలగింపు అమానవీయ చర్య

**- న్యాయం జరిగే వరకు పోరాటం**
**- ప్రత్యామ్నాయ స్థలాల కేటాయింపే పరిష్కారం**
**- బాధితులను పరామర్శించిన కూనంనేని**



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 27(ప్రభాతవార్త):**
ఖమ్మంలో పేదల ఇండ్ల తొలగింపు అమానవీయ చర్య అని కనీసం నోటీసులు ఇవ్వకుండా ఎలా తొలగిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. కొందరు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వితండవాదం చేస్తున్నారని పేదల పట్ల ఇలా వ్యవహరించడం సరైంది కాదన్నారు. శుక్రవారం వెలుగుమట్ల నిర్వాసితులు ఆశ్రయం పొందుతున్న టిటిడిసి, అంబేద్కర్ భవన్లో ని బాధితులను పరామర్శించారు. జరిగిన ఘటన గురించి తెలుసుకున్నారు. పేదలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఏ ప్రాంతం నుంచి వచ్చారు, ఎంత కాలంగా నివాసం ఉంటున్నారు, కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్న కూనంనేని బాధితులకు కనీస అవకాశం ఇవ్వకుండా ఇలా వ్యవహరించడం అత్యంత బాధాకరమన్నారు. బతుకుదెరువు కోసం సుదూర ప్రాంతాల నుంచి ఖమ్మం వచ్చి తలదాచుకునేందుకు భూదాన్ భూముల్లో గుడిసెలు వేసుకోవడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. మీరు పాకిస్తానీలు, బంగ్లాదేశ్ వారు కాదు కదా చుట్టు పక్కల వారే కదా అని ఆయన తెలిపారు. వెలుగుమట్లలోనే ఇల్లు ఇల్లు తిరిగి సర్వే చేసి ఒకవేళ అనర్హులు ఉంటే చర్యలు తీసుకుంటే బాగుండేదని అలా కాకుండా భయోత్పాత వాతావరణాన్ని సృష్టించి పిల్లలు, వృద్ధులు, మహిళలు ఖిఖిఅనేది చూడకుండా వీధినపడేయటం ఏరకమైన ప్రజాస్వామ్యమని కూనంనేని ప్రశ్నించారు. ఒకసారి కాకపోతే పలుసార్లు సంప్రదింపులు జరపాలని పేదలను సంతృప్తిపరిచి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. సమస్యకు పరిష్కారం చూపకుండా బాధితులపై నేరం మోపడం అధికారం ఉంది. కదా అని ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూదాన్ భూముల్లో ఉన్న పేదలకు పట్టాలు అందజేస్తామని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించారని కూనంనేని గుర్తు చేశారు. పేద ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని న్యాయం జరిగే వరకు పేదల పక్షాన పోరాడతామన్నారు. జిల్లాకు చెందిన మంత్రులు ఈ విషయంలో చొరవ చూపి బాధితులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులకు సరైన ఆదేశాలు ఇచ్చి అవి అమలు జరిగేవిధంగా చూడాలన్నారు. కొందరు కమ్యూనిస్టుల గురించి తెలియక స్వార్థం కోసం విమర్శలు చేస్తున్నారని కూనంనేని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సుదీర్ఘ పోరాట చరిత్ర కమ్యూనిస్టులదని వేల మందికి పోరాట ఫలితంగా నివాస స్థలాలు దక్కాయని ఆయన తెలిపారు. నాగార్జున సాగర్ కాలువ కట్టలపై గుడిసెలు వేసిన తర్వాత వారికి ప్రత్యామ్నాయ స్థలం చూపి సంతృప్తి చెందిన తర్వాతే గుడిసెలు తొలగించడం జరిగిందని తెలిపారు. కమ్యూనిస్టు నాయకుడు ఉదయ్కుమార్ నగర్ పేరుతో వందలాది మందికి పట్టాలు ఇవ్వడం జరిగిందని సాంబశివరావు గుర్తు చేశారు. ప్రజల పక్షాన పోరాడటం, పేదలకు అండగా నిలవడం మా బాధ్యత అని దానిని ఎవరు గుర్తు చేయాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పునరావాస కేంద్రంలో కనీస వసతులు కల్పించాలని ఎక్కడ నుంచి తొలగించారో అక్కడే పేదలకు స్థలాలు కేటాయించాలన్నారు. ఉన్నతాధికారులు ఏ లక్ష్యం కోసం ఆ భూమి నుంచి పేదలను ఖాళీ చేయించారో వివరించాల్సిన అవసరం కూడా అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మోలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు. ఏపూరి లతాదేవి, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**– ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:** బంజారాల ఆరాధ్య దైవం, సామాజిక సంస్కర్త సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక హోమ పూజలు చేశారు. అధికారికంగా జరిగిన కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని గిరిజన సాంప్రదాయక దుస్తులతో పాటు తలపాగాలను ధరించి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు పదిలంగా అందించేందుకు ప్రతి ఒక్కరం కృషి చేయాల్సి ఉందన్నారు. ఇందుకు తన వంతు బాధ్యతగా ఎల్లవేళలా సహకారం ఉంటుందని చెప్పారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను స్మరించుకుంటూ, అందరం ఆచరించాలని అన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని ప్రత్యేక వేడుకగా అధికారికంగా జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాందాస్ కు గిరిజన సంఘాల నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు లకావత్ నాగేశ్వరరావు, గుగులోతు కేశవ్, బానోతు రాంబాబు, జూలూరుపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, ఎండిఓ అజయ్, వ్యవసాయశాఖ అధికారి దీపక్ ఆనంద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, యువజన అధ్యక్షుడు కంచర్ల హరీష్, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరు మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, మాజీ సర్పంచులు ధారావత్ రోజా, భూక్య రాములు, హలావత్ రఘు, కాంగ్రెస్ నాయకులు రామిశెట్టి రాంబాబు, మల్లెల నాగేశ్వరరావు, కాజా రమేష్, లేళ్ళ అప్పిరెడ్డి, రామిరెడ్డి, దుద్దుకూరు సుమంత్, లచ్చు నాయక్, ధారావత్ రాంబాబు, లేళ్ల గోపాలరెడ్డి, సర్పంచులు సంగం లక్ష్మి కుమారి, బోడా దుర్గ భీమారావు, లకావత్ రెడ్డి, బాదావత్ రాంబాబు, బానోతు మంగులాల్, భూక్య చంద్రబాబు, బానోతు బుల్లి, బానోతు సుమలత, ధర్మసోత్ పద్మ, భూక్య అరుణ, భూక్యా జ్యోతి, గంగావత్ నవీన్, చింతా జగన్నాథం, భూక్య ప్రసాద్, ఆంగోతు రామారావు పలువురు ప్రజాప్రతినిధులతో పాటు గిరిజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## అతివేగం వద్దు.. సురక్షిత ప్రయాణమే ముద్దు

**- డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఇల్లందు సీఐ సురేష్**

**ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**




ప్రతి ఒక్క వాహనదారుడు వారి వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ సూచించారు. శుక్రవారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాలు, ఇల్లందు డిఎస్పి సూచనల మేరకు ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. డ్రైవర్లు వాహనాలను అతి వేగంగా కాకుండా సురక్షి తంగా నడపాలని కోరారు. ప్రతి డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనానికి సంబందించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో అతి నమ్మకం, నిరక్ష ్యం ఉండవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహనా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం వెంకటేశ్వర ఆప్టికల్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంధం వెంకటేశ్వర్లు, ఎస్ఐ సమ్మిరెడ్డి, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.




## పిఓ, ఎస్పిని కలిసిన మార్కెట్ కమిటీ ఛైర్మన్

**ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త:**



ఐటిడిఎ పిఓ రాహుల్, జిల్లా ఎస్పి రోహిత్ రాజు లను శుక్రవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి నేడు సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో జరగనున్న సంత్ సేవాలాల్ జయంతి ముగింపు వేడుకలకు అతిధులుగా హజరు కావాలని ఆహ్వానం అందజేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ లు హాజరవుతున్నట్లు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద, సుదిమళ్ళ మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, టౌన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఆయిల్‌ఫెడ్‌పై కుట్ర పన్నుతున్న ప్రైవేట్ కంపెనీలు

### రైతులకు నష్టం వస్తే సహించేది లేదు

### పామాయిల్ గ్రోవర్స్ నాయకుల హెచ్చరిక

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**

తెలంగాణ ఆయిల్ ఫెడ్ ను అస్థిరపరిచి, దేశంలోని ఆయిల్ పామ్ వ్యవస్థ ను, రైతులను నష్టపరిచేందుకు తెలంగాణ లోని ప్రైవేటు ఆయిల్ పామ్ కంపెనీలు కుట్రపన్నుతున్నాయని, ఈ కంపెనీ యజమానులు కు పలువురు అధికారులు, అధినేతలు అండదండలు మెండుగా ఉన్నాయని, పామాయిల్ సాగుదారులకు ఏ చిన్న నష్టం వచ్చినా సహించేది లేదని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ ఫాం గ్రోయర్స్ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు ఉమా మహేశ్వర రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్‌బి అతిధి గృహం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు 12 అంశాలు పై వారి అనుమానాలు ను, రైతులు కు జరిగే నష్టాన్ని ఏకరువు పెట్టారు. తెలంగాణ హైకోర్టు లో 13 ఆయిల్ కంపెనీలు పామాయిల్ గెలలు కొనుగోలుకు కొలబద్ద అయిన ఓఈఆర్ నిర్ధారించే పద్ధతిని మార్చమని కేసు వేశారు. ఈ పద్ధతి ని మారిస్తే రైతుల కు ప్రైవేటు కంపెనీలు తమ ఓఈఆర్ ను తక్కువుగా చూపి రైతులకు తక్కువ రేటు చెల్లించే ప్రమాదం ఉందన్నారు. ఆయిల్



పామ్ రైతాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఫ్రీ యూనిక్‌కు కేటాయించిన అన్ని ఆయిల్ ఫెడ్ కాంట్రాక్ట్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా ఆయిల్ పామ్ నర్సరీలను పరిశీలిస్తున్న ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆయిల్ పామ్ నర్సరీ లో మొక్కల పెంపకం గురించి విలేకర్లు తో మాట్లాడుతూ నాణ్యత పారదర్శకత రైతు శ్రేయస్సు అనేది ఆయిల్ ఫెడ్ నినాదం అని చెప్పారు. కానీ ఆయిల్ పామ్ రైతులకు ఆయిల్ పామ్ నర్సరీ చూసేందుకు అనుమతి ఇవ్వమని ఆయిల్ ఫెడ్ ఎండీ, జీఎం , చైర్మన్ లకు రెండ్ సార్లు లెటర్స్ వ్రాసినా ఇప్పటివరకు స్పందించ లేదన్నారు. మరి చైర్మన్‌కి అంత నాణ్యత తోపెంచే నర్సరీ రైతులకు చూపించటానికి ఎందుకు భయపడుతున్నారో తెలియదన్నారు. ఇన్ని రోజులు అసలు ఆయిల్ పామ్ లో అసలు వంద్వత మొక్కలు ఉండవు అని వాదించే

ఆయిల్ పామ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఇప్పటి వరకు 29,000 హాఫ్ టైప్ మొక్కలుఆయిల్ ఫెడ్ జేసీబలతో తొలగించారని వారు చెప్పటం సంతోషం. ఇంకా ఇలా పీకాల్సి న తోటలు చాలా ఉన్నాయి అని వారు గుర్తుంచుకోవాలన్నారు. బాధిత రైతులు ఎన్ని దరఖాస్తులు ఇచ్చినా, కోర్టునుండి డైరెక్షన్స్ వచ్చినా స్పందించని ఆయిల్ ఫెడ్ చర్యలను సమర్థించి ఇప్పుడు రైతు శ్రేయస్సు గురించి మాట్లాడటం హాస్యాస్పద మన్నారు. ఈ సమావేశంలో కారం శ్రీరాములు, చెలికానిసూరిబాబు, దొడ్డ లక్ష్మినారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, కలపాల భద్రయ్య, ప్రసాద్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత, గ్రామీణ ప్రాంతాల అభివ ద్దే లక్ష్యం

**దమ్మపేట, :ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల అభివ ద్ధి, మహిళ సాధికారతకు, విద్యా ప్రమాణాల పెంపుకుప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం దమ్మపేట మండలంలో పర్యటించి పలు అభివ ద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మండలంలోని పూసుకుంట గ్రామంలో స్వయం సహాయక మహిళల కోసం కమ్యూనిటీ భవనం నిర్మాణాని , ప్రభుత్వ పాఠశాలలో (జీపిఎస్) కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే జారె శంకుస్థాపన చేశారు. ఆర్లపెంట గ్రామంలో స్వయం సహాయక సంఘాల కమ్యూనిటీ భవనం, టీడబ్ల్యూపీఎస్ పాఠశాల కాంపౌండ్



వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్వారిగూడెం పంచాయతీ పరిధిలోని సుధాపల్లి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి, రాచూరుపల్లి పంచాయతీ పరిధిలోని పాత లచ్చాపురం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. జమేదార్ బంజర పంచాయతీ గుర్వాయిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి



శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, అభివ ద్ధే లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివ ద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ ఫారం లో వెలుగు చూస్తున్న క్షేత్రస్థాయి లోపాలు

## రికవరీ లకు సిఫార్సులు

**కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పనులకు సంబంధించి ఓపెన్ ఫారం లో క్షేత్రస్థాయిలో జరిగిన పనులలో లోపాలు వాటి వల్ల ూలీలకు జరిగిన నష్టం తోపాటు పలు పనులకు పేమెంట్ చేసిన వాటికి రికవరీ ల కోసం సిఫారసులు పని జరిగే ప్రదేశా ల్లో ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు ఉండాలని అధికారులు సూచించారు. 20 24 2025 సంవత్సరంలో మండలం లో జరిగిన ఉపాధి హామీ పనులపై శుక్రవారం ప్రజా వేదిక కార్యక్రమం ఎంపీడీవో శ్రీనివాస రావు అధ్యక్షతన నిర్వహించగాడీఆర్డీఓ అడిషినల్ పీడీశ్రీదేవి హాజర య్యారు. మండల పరిధిలోని 8 గ్రామ పంచాయతీలకు సంబంధించి సామాజిక పనికి బృందం పనుల పరిశీలనలో అనేక విషయాలు బహిర్గత మయ్యాయి. రికార్డులు అప్డేట్ గా లేవనేది గుర్తించారు. పలువురికి జాబు కార్డులు ఉన్న పని కల్పించడం లేదని కూలీలు తెలిపినట్లు వివరించారు. మాదారం గ్రామపంచాయతీల 17 పనులకు 32 లక్షల 62వేల 575 రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీలో8 77 మంది కి జాబు కార్డు ఉండగా 470 మందికి పనులు కల్పించినట్లు తెలిపారు. నర్సరీ ప్లాంట్ కింద నాటిన 19464 మొక్కలు బతికినట్టు తెలిపారు. పంచాయతీకి కోటి 27 లక్షల రూపాయలకు పైగా నిధుల కేటాయింపు జరిగిన కేవలం 38 లక్షలు పనులు మాత్రమే పూర్తయినట్టు తెలిపారు. మల్లం వెంక టేశ్వర్లు ఇంటి నుండి కొత్త తండా వరకు జరిగిన జరిగిన పనుల్లో1652 మీటర్ల పనులకు ఐదు లక్షల 51 వేల 330 రూపాయలు పైగా చెల్లిం పులు జరిగినట్లుగా తెలుపగా అందులో1338 జరిగిందని 314 మీటర్లు తేడా రావడంతో అదనంగా 78634 రూపాయలు చెల్లించినట్లు గుర్తించామన్నారు. ఐదు పనులలో నేమ్ బోర్డు ఏర్పాటు చేశారని 12 పనులకు నేమ్ బోర్డు లేవని తెలిపారు. డిడి మాట్లాడుతూ వాటికి రైతుల వద్ద వాంగ్మూలాలు తీసుకొని సమ్మిట్ చేయాలని లేకపోతే చర్యలు తీసుకుంటా మన్నారు. 1 ఏప్రిల్, 2024 నుండి 31 మార్చి, 2025 వరకు 561 పనులకు తనిఖీలలో గుర్తించిన అంశాలపై ప్రజా వేదిక (ఓపెన్ ఫోరం) నిర్వహించారు. ఎన్ఆర్ఆజీఎస్ కింద 469 పనులు, పీఆర్ కింద 91 పనులు, మన ఊరు మన బడి(హౌసింగ్) కింద 01 పనిని గుర్తిం చారు. వినవస్తున్నాయి. ఈ ఏడాది జరిగిన 561 పనులకు ఓపెన్ ఫోరం నిర్వహిం చారు. ఎన్ఆర్ఆజీఎస్ కింద 469 పనులు, పీఆర్ కింద 91 పనులు, మన ఊరుమన బడి(హౌసింగ్) కింద 01 పనిని గుర్తించారు కూలీలు, మెటీరియల్ కింద మొత్తం కలిపి రూ. 9,00,32,392 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. వారం రోజులుగా తనిఖీ బృందం గ్రామాలలో పనులను పరిశీలించి నివేదిక రూపొందించారు. పనులలో జరిగిన తప్పిదాలలో ఉపాధి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్ నుండి రికవరీ చేయాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి. శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, అంబుడ్స్మెన్ రమేశ్ బాబు, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్, క్వాలిటీ కంట్రోలర్ వీరయ్య, డిప్యూటీ విజిలెన్స్ ఆఫీసర్ సక్రియ నాయక్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ శ్రీకాంత్, జూనియర్ క్వాలిటీ గంటోబర్ అనిల్ కుమార్, కార్యదర్శులు స్థానిక ఉపాధిసిబ్బంది పాల్గొన్నారు




## యూట్యూబ్ ఛానల్ వ్యక్తిపై ఫిర్యాదు




**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబ్ ఛానల్ వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిందిగా దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, తుమ్మల అభిమానులు దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి రాష్ట్ర జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడు అభివృద్ధి గురించి ఆలోచించే తుమ్మలపై చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని దమ్మపేట పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డికి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, అడపా రాంబాబు, కాసాని నాగప్రసాద్ ,ఎండి వలీ పాషా, యర్ర వసంతరావు,ప్రభాకర్ కాంగ్రెస్ కార్యకర్తలు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేడు శనివారం నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు దమ్మపేట తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 88 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత లబ్ధిదారులందరూ నిర్ణీత సమయానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని తహసీల్దార్ ఈ సందర్భంగా కోరారు.

## రెండవ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ శిబిరం



**అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట విద్యార్థులు మల్లాయిగూడెం గ్రామంలో 2వ రోజైన శుక్రవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మొదటగా వారు రైతుల పొలాల్లో మట్టి నమూనాలనుసేకరించారు. అలాగే భూసార పరీక్షా నమూనా నీ సేకరించే విధానం, భూసార పరీక్ష కార్డుల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం జమీమా మనం తినే ఆహారంలో, పండించే పంటలో, నేలలో ఉండే అవశేషాలను గురించి వివరించారు. దుపరి ఎనఎసఎస్ వాలంటీర్లు నాటు కోడి గుడ్డు ఇంకుబేటర్ సెంటర్ ను సందర్శించారు. విద్యార్థులు గ్రామంలోని వివిధ వీధుల్లోకి వెళ్లి పరిసరాలని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎనఎసఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు స్రవంతి, ఝాన్సీ రాణి, శ్రీజన్ ల ఆధ్వర్యంలో జరిగింది.

# రోడ్లు బాగుంటేనే..గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

**ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్**

**1074.63 లక్షల రూ పాయలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన**

ఏన్కూరు,ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :



రోడ్లు బాగుంటేనే..గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామం నుంచి ఏన్కూరు వరకు (వయా వెంకటరాయ గండి) నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్డుకు మాలోతు రాందాస్ నాయక్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.సుమారు1074.63 లక్షల రూపాయలతో యస్.టి.యస్. డి.ఎఫ్ నిధులతో తారు రోడ్డు నిర్మించనున్నారు.ఈ సందర్భంగా మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ..ఈ రోడ్డు నిర్మాణం ద్వారా రైతులకు..గ్రామ ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోనే ప్ర తి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన అన్నారు.అన్ని గ్రామాల అభివృద్ధికి కాం గ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ప్రజా పాలనలో గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వంలో రోడ్ల మొత్తం అధ్వానంగా తయారయ్యాయని ఆయన అన్నారు.గత ప్రభుత్వం గ్రామాల ను నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాలకు నిధులు కేటా యించకుండా..వివక్ష చూపడంతో..చాలా గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రతి గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా..కాం గ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.పేద ప్రజల కోసం అనేక సం క్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందని ఆయన అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని ఆ యన అన్నారు.సంక్షేమం..మరియు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో పనిచేస్తుందని ఆయన అన్నారు.ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా నర్సి,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధి కారి పల్లి భాగ్యశ్రీ,తహ సిల్దార్ సిహెచ్ శేషగిరిరావు,ఐటిడిఏ డీఈ బానోతు రాజు,ఏఈ విజయ్ కుమార్,సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల స్వర్ణ నరేందర్,మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగ్గులోతు ల చ్చిరాం నాయక్,ఉప సర్పంచ్ శివలంకి వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా లాలు నాయక్,శెట్టిపల్లి నరేష్,వాసిరెడ్డి నాగేశ్వ రరావు,మేడా ధర్మారావు,మాలోతు నరసింహారావు,పఠాన్ మజీద్ ఖాన్,మా దినేని లెనిన్,శివ శంకర వర ప్రసాద్,కూరాకుల రమేష్,కాంగ్రెస్ కార్యకర్తలు, మండల నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారమే యూనియన్ లక్ష్యం టీ.ఎన్.జి.వో.ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**వైద్యాధికారి, డాక్టర్ సురేష్**

కారేపల్లి: ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ఉద్యోగుల సమస్యల పరిష్కారమే యూనియన్ లక్ష్యమని డాక్టర్ సురేష్ అన్నారు.మండల కేంద్రమైన కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీ.ఎన్.జి.వో.ఎస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం యూనియన్ అధ్యక్షుడు మొట్ట వీరన్న, కార్యదర్శి జె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలోవైద్య అధికారి డాక్టర్ సురేష్ చేతుల మీదుగా క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యత సమన్వయం సంస్థ అభివృద్ధికిదోహదపడతాయని పేర్కొన్నారు.యూనియన్ ప్రతి సంవత్సరం విడుదల చేసే క్యాలెండర్, డైరీలు ఉద్యోగుల దైనందిన కార్యక్రమాలలో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. అనంతరం ఆవిష్కరించిన క్యాలెండర్, డైరీలను వైద్య సిబ్బందికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ సురేష్,డాక్టర్ రత్న మనోహర్,కామేపల్లి రెవెన్యూ అధికారి,సుధాకర్ రావు,యూనిట్ బాధ్యులు ఫజల్ అహ్మద్, పగిడి శెట్టి నరసింహారావు, సూర్యం, నరేష్ మరియు వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయితీల అభివృద్ధికై పాటుపడండి-శిక్షణ ధ్రువపత్రాలు అందుకున్న సర్పంచులు

కారేపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



గ్రామాలలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ పంచాయతీలు అభివృద్ధికి పాటుపడాలని నూతన సర్పంచులకు పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ మధులత అన్నారు. సింగరేణి మండలానికి చెందిన నూతనంగ ఎన్నికైన 41 మంది గ్రామ సర్పంచ్లు డి పి ఆర్ సి భవనంలో పాలన అంశాలపై ఐదు రోజులపాటు ప్రత్యేక శిక్షణ పొందారు.రాబోయే ఐదేళ్లు అత్యంత కీలకమనిఆమె స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగాప్రతిరోజూ పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులుస్వయంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా జరుగుతుందా లేదా అన్నదినిరంతరం పరిశీలించాలని చెప్పారు. వేసవికాలంలో తాగునీటి ఎద్దడిరాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సర్పంచ్ భానోత్ హీరాలాల్, కొత్త తండాకు చెందిన ధారావత్ మంగీలాల్, మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమ నరేష్ అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్, గాదేపాడు సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, సూర్య తండా సర్పంచ్ రాందాస్ నాయక్, గోవింద్ తండా సర్పంచ్ నునావత్ కిరణ్ నాయక్, దుబ్బ తండా సర్పంచ్ ఆంగోత్ మత్రు, పాత కమలాపురం సర్పంచ్ తేజావత్ బాబురావు, గిద్దవారిగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు, చీమలపాడు సర్పంచ్ మాలోత్ లలిత బావుసింగ్, పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత బాలాజీతో పాటు ఇస్లావత్ రాజు, భూక్య బాలు తదితరులు శిక్షణ పూర్తి చేశారు. సర్పంచ్ లు అందరి తో పాటు మండల పంచాయితీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్ గారు పాల్గొన్నారు

## ముచ్చర్ల ముత్యాలమ్మ గుడి వద్ద చేతిపంపుకు మరమ్మతులు

కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలోనిముత్యాలమ్మ తల్లి గుడి వద్ద చేతి పంపు కు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వ ర్యంలో శుక్రవారం మరమ్మతు పనులు నిర్వహించారు.వేసవికాలం దృష్ట్యా మం చినీటిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.అందులో భాగంగానే ముంద స్తుగా చేతిపంపుల మరమ్మతు పనుల ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.నీటి ఎద్ది డి లేకుండా చేయడమే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో బోర్ మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొన్నెకల్లు పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం పొన్నెకల్లు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదు వుల తల్లి సరస్వతి దేవి విగ్రహాన్ని, లైబ్రరీ ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శని వారం ఉదయం 8:30 గంటలకు ఆవిష్క రిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శుక్రవారం తెలిపా రు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచు లు, వార్డ్ మెంబర్ లు , గ్రామ శాఖల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అ నుబంధ సంఘాల నాయకులు, యువజ న కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయ కులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

ఏన్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అభయహస్తం..ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా..ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ..ఏన్కూరు మండలంలోని తెలంగాణ ఉద్యమకారుల ఆ ధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రాన్ని అంద జేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కమిటీ సభ్యులు..ఉద్యమ గిద్దగిరి సత్యనారాయణ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు 2001 సంవత్సరం నుండి రాష్ట్ర సాధించే వరకు ఆలు పెరగని పోరాటం చేసి మానసికంగా..ఎంతో నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించాలని అన్నారు.ఆరు గ్యారెంటీలలో భాగంగా..అభయ హస్తం పథకం ను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆవేద న వ్యక్తం చేశారు.ఉద్యమకారులు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించిన ఫలితంగా ఉద్య మకారుల తరపున వాదించిన న్యాయవాది కరుణాకర్ రెడ్డి వాదనల ను అంగీకరించి జస్టిస్ విజయ సేన రెడ్డి తీర్పు మేరకు అభయ హస్తంలో అ ప్లై చేసుకున్న తెలంగాణ ఉద్యమ కారులకు వెంటనే 250 గజాల స్థలం..ఇ ళ్లు..పెన్షన్ తదితర సౌకర్యాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమములో ఉద్యమకారులు ఇటికాల రాజు,కొండే వెంకటేశ్వర్లు,కొంటు సాంబయ్య,నల్లబోతుల రమేష్,ఇంజం దేవదాసు,గణేష్,తదితరులు పాల్గొ న్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు.**

ఏన్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బొల్లి వెంకటేశ్వర్లు డి మాండ్ చేశారు.మండల కేంద్రమైన ఏనుకూరులో విలేఖలతో బొల్లి వెంకటేశ్వ ర్లు మాట్లాడుతూ..రైతులకు ఇప్పటివరకు రైతుబంధు సక్రమముగా జమ కా లేదని..పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు.మ హిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానని ఎన్నికల సమయంలో ప్రకటిం చినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేరలేదని..పింఛన్లు 4000 వేల రూపా యల వరకు పెంచుతామని చెప్పినా అమలు చేయలేదని ఆయన విమర్శిం చారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కూడా పూర్తిస్థా యిలో అమలు కాకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.ప్రజలకు ఇచ్చి న హామీలను నిలబెట్టుకోవడంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద ని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా రైతులు..మహిళలు..పింఛన్ దారుల పట్ల బాధ్యతగా వ్యవహరించి పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు.

# సైన్స్‌తోనే సమాజ ప్రగతి... మానవ మనుగడ..

**- చిన్ననాటి నుంచే లక్ష్యం ఏర్పరచు కోవాలి: ఎమ్మెల్యే**

**- విశ్వశాంతిలో ముగిసిన సైన్స్ వారోత్సవాలు...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**




సైన్స్ తోనే సమాజ ప్రగతి ఆధారపడి ఉందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం ( ఫిబ్రవరి 28) పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన సైన్స్ వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపులో భాగంగా విద్యార్థులు రూపొందించిన సుమారు 200 రకాల అంశాలను సైన్స్ ఎక్స్పోలో ప్రదర్శించారు. ఎగ్జిబిషన్ ప్రారంభించిన అనంతరంవిశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ...ప్రయోగాల ద్వారా, నేర్చుకోవడం వలన విద్యార్థులలో అవగాహన శక్తి, తెలుసుకోవాలనే కోరిక, సైన్స్ పట్ల ఆసక్తి, ప్రాజెక్టు చేయగలననే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచె ఒక లక్ష ్యం ఏర్పరచుకొని దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా బేగం కమల్, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలమాట్లాడుతూ మానవ మనుగడ సైన్స్ తోనే ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమల్ పాష, వార్డ్ కౌన్సిలర్ వీరవాడఅపర్ణ తదితరులు విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి వారిని అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, అవినాష్ ఉపాధ్యా యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# "కొత్తూరు పైలెట్" ప్రాజెక్టులో ఇందిరమ్మ ఇల్లు జోష్...

**- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడి సొంతింటి కళ సాధ్యం...**

**- ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**





ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న పేద వాడి సొంత ఇంటి కళ ఇందిరమ్మ రాజ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో మండల స్థాయిలోఇందిరమ్మ పైలెట్ ప్రాజెక్టు కింద కొత్తూరు గ్రామాన్ని ఎంపిక చేసి నిరుపేదలైన 67 మంది పేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయగా వారు 57 గృహాలను సొంతంగా నిర్మించుకొని శుక్రవారం ఆనందంగా పండగ వాతావరణం లో ఎమ్మెల్యే చే గృహప్రవేశాలు చేసుకున్నారు. ఇక్కడ నివసిస్తున్న నిరుపేదలైన గంగిరెద్దుల కుటుంబాలకు చెందిన వారు రేకులు వేసుకొని గతంలో జీవిస్తున్న వీరు రేకుల కాలనీగా పేరు పెట్టుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరి ఇవ్వటంతో ఒకే చోట ఉన్న ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోవడంతో ఇట్టి ప్రాంతాన్ని ఇందిరమ్మ రేవంత్ రెడ్డి కాలనీగా నామకరణం చేసుకొని నేడు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గృహ ప్రవేశానికి వస్తుండటంతో నిరుపేదలైన కుటుంబాల వారు ఎదురేగి ఎమ్మెల్యే దంపతులకు పూలవర్షంతో వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమారులు మాట్లాడుతూ గత పదేళ్ల నుంచి ఇల్లు లేక పేదలు ఇబ్బంది పడుతున్నారని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలనలో, జిల్లా మంత్రులైన మల్లు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లాసహాయ సహకారాలతో నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు అయ్యారని, ప్రతి ఇంటి నిర్మాణానికి పేదవారికి 5 లక్షల రూపాయలు ఉచితంగా ప్రభుత్వం నేరుగా అతను అకౌంట్ లోనే జమ చేస్తుందని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. ఎన్నోసంవత్సరాల నుంచి పేదవాడికి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలు ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇల్లు మంజూరు చేయటంతో వారు స్వయంగా నిర్మించుకొని గ్రామ గ్రామాన, పట్టణాల్లో ,వాడల్లో, గృహప్రవేశాలు పండగ వాతావరణం లో జరుపుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అన్నారు. పేదలు సొంతంగా ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు నిర్మించుకున్నందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని, లబ్ధిదారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అభినందించారు. అనంతరం కొత్తూరు గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను, గ్రామ పెద్దలు దాతల సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంఎల్ఏ డాక్టర్ మట్ట రాగమయి దయానంద చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానా కమల భాష, బొంతు సుమలత వేణు, పంచాయతీరాజ్ డి ఈ వెంకటేశ్వర్లు, తాసిల్దార్ కుందూరు లక్ష్మి, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, సర్పంచి, ఉప సర్పంచ్, శ్రీనివాస్, రామ్మోహన్ రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు శివ వేణు, గాది చెన్నారావు, హౌసింగ్ అధికారులు, అనధికారులు హాజరైయ్యారు.

# మచ్చలేని ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత తుమ్మల

**కల్లూరు, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లాలో అభివృద్ధి పథంలో నడిపించిన నాయకులు పుట్టారు అంతే తప్ప పేద ప్రజల భూములు లాక్కొని సంపాదనే ధ్యేయంగా భావించే నాయకులు కాదు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం మచ్చలేని ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వర రావు ని విమర్శించడం క్షమించరాని నేరం క్రింద వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులు కేసు పెట్టడం జరిగినది. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఆగత్యం లేదు అని మచ్చలేని నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, యువ నాయకుడు మన రెవెన్యూ మంత్రి పొంగు లేటి శ్రీనివాస రెడ్డి మన ముఖ్యమంత్రి గురించి మాట్లాడడం క్షమించరాని నేరం అన్నారు. పత్రికలు వారికి ఇచ్చే స్వేచ్ఛ ఇందుకేనా? ఖమ్మం జిల్లాలో పేదల భూములు లాక్కున్నారంటూ గగ్గోలు పెడుతున్న ప్రతిపక్ష నాయకులు కొద్దిగా ఆలోచించి మాట్లాడాలి గత ప్రభుత్వంలో జరిగినటువంటి భూములు కోర్టు తీర్పు కనుగుణంగా జరుగుతున్న దాన్ని అడ్డగోలుగా మాట్లాడడం, ప్రతిదీ రాజకీయ కోణంలో ఆలోచించి విమర్శించడం ప్రజల్ని తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్ వారికి అలవాటుగా మారింది అన్నారు. సైబర్ నేరగాళ్లని పెంచి పోషించింది ఎవరు? ఈ భూములు ఎవరివి? మీ ప్రభుత్వంలో ఎందుకు ఆ తీర్పుని ఎందుకు విశ్వసించడం లేదు రాజకీయం ఎందుకు చేస్తున్నారు? సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఎవరు పెంచి పోషించారు? ఇది ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది అన్నారు. ఇందులో మట్టా దయానంద్ పాత్ర ఎంతవరకు ఉంది అన్నారు. ఇన్ని ఘోరాలు చేసిన వారు ఏ పార్టీలో ఉన్నారు, ఇవి అన్నీ తెలుసుకుని పత్రికల వారు బాధ్యతగా వ్యవహరించాలి తప్ప పత్రికా స్వేచ్ఛని దుర్వినియోగం చేయకూడదు అన్నారు. దయచేసి అర్థం చేసుకోండి అన్నారు. ప్రజలకి సేవ చేసే నాయకుల్ని ఎలాంటి మచ్చలేని ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత తుమ్మల ని విమర్శించడం క్షమించరాని నేరం అన్నారు.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.




# సత్తుపల్లి108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్..

**- సిబ్బందిని అభినందించిన జిల్లా మేనేజర్...**

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



ఖమ్మం జిల్లా108 అత్యవసర సర్వీసుల ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ సత్తుపల్లి లో ఉన్న 108 అంబులెన్స్ ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 24 గంటలు నిరంతర పర్యవేక్షణలో భాగంగా, మూడు( మహబూబాద్ భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం ) జిల్లాలలో ఉన్న నాలుగు(108,102,1962, ఎఫ్ హెచ్ ఎస్) సర్వీసులను 30 సెకండ్లలో బయలుదేరే విధంగా సర్వీసులను సమన్వయ పరుస్తూ సత్తుపల్లి చేరుకున్నారు. సత్తుపల్లి లో ఉన్న 108 అంబులెన్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అందులో ఉన్న పరికరాల పనితీరును, ఉద్యోగుల పనితీరును మెడిసిన్స్ గడువు తేదీలను, అంబులెన్స్ శుభ్రతను పరిశీలించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. అర్బన్( మైదాన ) ప్రాంతాల్లో రూరల్( గ్రామీణ) ప్రాంతాల్లో, ఏజెన్సీ( గిరిజన) ప్రాంతాల్లో నిర్దేశించిన సమయానికే చేరుకోవాలని జిల్లా మేనేజర్ సూచించారు. అత్యవసర సమయాల్లో క్షతగాత్రులకు గోల్డెన్అవర్పాటించాలనినెలవారి కేసుల సంఖ్య పెంచాలని సూచించారు, డ్యూటీలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. సత్తుపల్లి 108 డ్యూటీలో ఉన్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ యర్ణం.అప్పారావుని, పైలెట్ షేక్ అన్వర్నిఅభినందించారు. ఇటీవల కాలంలో నూతనంగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ గానియమితులైన డాక్టర్ సురేష్ నారాయణ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాస్థాయిలో అత్యవసర సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఖమ్మం జిల్లా108 ఉద్యోగులైన, యర్ణం.అప్పారావుకి( సత్తుపల్లి), కాకర్ల మాధవరావు( వేంసూర్ 108 )కి మూడు నెలలకు ఒకసారి ఇచ్చే ఉత్తమ (స్టార్ ఈఎంటి) అవార్డును ఏరియా సూపరింటెంట్ డాక్టర్ సురేష్ నారాయన్ చేతుల మీదుగా అందజేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా సత్తుపల్లి102 వాహనాన్ని తనిఖీ చేస్తూ కెప్టెన్ కట్టం. మహేష్ కి పలు సూచనలు చేశారు, పశుసంచార వాహన సిబ్బంది పేరావిట్ మల్లెల్ల జగదీష్ ని, కెప్టెన్ వేమూరి.మహాకవి ని,హెల్పర్ షేక్. సుభాని ని అభినందించారు. ఈ తనిఖీలో ప్రోగ్రాం మేనేజర్ వెంట ఖమ్మం జిల్లా నాలుగు సర్వీసుల మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్ ఉన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలో సైతం ప్రోగ్రాం మేనేజర్. షేక్. నజీరుద్దీన్ నిరంతర పర్యవేక్షణ చేయటం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# 14 వార్డు డ్రైనేజీని శుభ్రం చేపిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్...

**సత్తుపల్లి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు గాంధీనగర్లోడ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో మాజీ మున్సిపల్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్ కూచంపూడి మహేష్ శుక్రవారం స్వయంగా దగ్గరుండి శుభ్రం చేయించారు. గత కొన్ని రోజుల నుంచి ఈ డ్రైనేజీలో చెత్తాచెదారంతో ఉండటంతో ప్రజలు వాడుకున్న నీరు, వర్షపు నీరు సైతం నిలిచి ఉండటం వల్ల వివిధ రకాల దోమలు చేరి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని మహేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన డ్రైనేజీని మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు.

## శాంతినగర్ అంగనవాడి కేంద్రంలో పిల్లలకు పలకలు బ్యాగ్స్ పంపిణీ



**వైరా టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

వైరా లోని శాంతినగర్ లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు స్కూల్ బ్యాగ్స్ శుక్రవారం అందించారు అంగన్వాడి కేంద్రానికి కిటికీలు లేని కారణంగా అవసర నిమిత్తం నాలుగు కిటికీలను అందించారుఅదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా అంగన్వాడి కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న మంచినీటి బోరును అధికారులతో మాట్లాడి పునరుద్ధరించారు బోర్న్ ను పునరుద్దించటం పట్ల ఆ వార్డు ప్రజలు



కౌన్సిలర్ వరలక్ష్మిని శ్యాం బాబు అభినందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వరలక్ష్మి మాట్లాడుతూ 20 వార్డులో కావలసిన మౌలిక సదుపాయాలను అందిస్తామని వార్డులో మంచినీటి సమస్య డ్రైనేజీ రహదారుల మరమ్మత్తు చేయించుట తన ముఖ్య ఉద్దేశం అని ఆమె ఈ సందర్భంగా తెలిపారు ప్రతి బజారులో చెత్తాచెదారం పడవేయకుండా మున్సిపాలిటీ చెత్త బండిలో వేయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి వార్డులో ప్రతిరోజు పర్యటిస్తానని వార్డు సమస్యలను దగ్గరుండి చూసి పరిష్కరించే విధంగా ప్రజల సహకారంతో కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు20వ వార్డు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకుడోత్ బిఖ్య ఎస్ కే రహీం పందు ఎస్కే రజిద్ గుగులోతు లక్ష్మీబాయి దుర్గా విజయ్ గడ సందుల దర్గయ్య తేజ రవి తేజ సైదులు కొమ్ము భాస్కర్ భానోత్ బావ సింగ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ కాలనీ లో ని చర్చిలో ప్రార్థనలు

**వైరా టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



ఇందిరమ్మ కాలనీలో చర్చిలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగాడాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యాన్ని కాపాడుతూ, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.ఆర్థిక సహాయం అందించారు వైస్ చైర్మన్ కట్ల సంతోష్ మాట్లాడుతూ చర్చి ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనిహామీఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొదిల హరినాథ్ ఉంద్రు శ్యామ్ బాబు పళ్లపు కొండలు పుల్లయ్య తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ చర్చి ఫాదర్లు, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చర్చి నిర్వాహకులు చైర్పర్సన్ మరియు వైస్ చైర్మన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు

## ముజ్జుగూడెంలో ఈద్గా నిర్మాణానికి శంకుస్థాపన



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

ముజ్జుగూడెం గ్రామంలో శుక్రవారం ఈద్గా నిర్మాణానికి రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నజీరుద్దీన్, నేలకొండపల్లి మండల అధ్యక్షులు షేక్. సుభాన్ మియా, ఖమ్మం పట్టణ టూ టౌన్ బాధ్యులు అల్లాహ్ బకాష్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ముజ్జుగూడెం యూనిట్ అధ్యక్షులు షేక్ ఖాజామియా, సంఘం ప్రతినిధులు షేక్.జానీమియా, చోటఖాజా, ఉస్మాన్, యాకూబ్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.

## వీర బ్రహ్మంగారి ఆలయ పూజ శంకుస్థాపన

**వైరా టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**



వైరాలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ లో శ్రీ జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ పూజా శంకుస్థాపన జరిగింది ముందుగా వేద పండితుల సమక్షంలో 13 మంది ఆలయ ట్రస్ట్ మెంబర్స్ దంపతులు పీఠం మీద కూర్చొని శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించి శంకు పూజకు పాలాభిషేకం చేసి ప్రతిష్ఠించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ హాజరై నవధాన్యాలువేసి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు కౌన్సిలర్లను అభినందించి సత్కరించారు శంకుస్థాపన కార్యక్రమాల్లో అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందించారు.

## శంకు పూజకు పాలాభిషేకం తరలి వచ్చిన భక్తులు



**వైరా టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

వైరాలో శ్రీ హరిహర అయ్యప్ప క్షేత్రం శాస్త్ర నగర్ శ్రీ జగద్గురు క్షేత్రం నందు అధునాతన అంగులతో నూతనంగా నిర్మించే వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ భూమి పూజ శంకుస్థాపన శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు 11. 34 నిమిషాలకు ముహూర్తానికి దేవాలయం శంకుస్థాపన శ్రీ విశ్వధర్మ క్షేత్ర వ్యవస్థాపకులు గాయత్రి ఉపాసకులు బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారి ప్రతిష్టాచార్య మంత్రో చరణల మధ్య భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు బ్రహ్మంగారి నామ జపంతో ఈ ప్రాంతం మారు మోగింది దీంతో వైరాలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది ఈ ఆలయాన్ని దాతలు కమిటీ సభ్యులు 10 లక్షల రూపాయలతో నిర్మించనున్నారు .వేద పండితులు సమక్షంలో 13 మంది ఆలయ ట్రస్ట్ మెంబర్స్ దంపతులు పీఠల మీద కూర్చొని శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించి శంకు పూజకు పాలాభిషేకం గావించి ప్రతిష్ట చేశారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ దేవాలయం పూజ శంకుస్థాపన కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైరా మున్సిపల్ నూతన చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, 3 వార్డ్ కౌన్సిలర్ బొర్రా ఉమాదేవి 12వ వార్డు కౌన్సిలర్





## కన్నులపండువగా సీతారాముల కల్యాణం

**కూసుమంచి, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ(సంతాన సీతారామ) దేవస్థానంలో ఈనెల 26 నుంచి శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్మాణ కర్త, ఏఆర్ ఏఎస్ఐ ఇంటూరి శేఖర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10గంటలకు శ్రీ సీతా సమేత శ్రీరాముడి తిరు కల్యాణ వేడుక కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది భక్తులు శ్రీ కల్యాణం వేడుకను కనులారా తిలకించారు. పాల్గుణ మాసం ఏకాదశి పునర్వసు నక్షత్రం సుముహూర్తాన స్వామి వారి తిరు కల్యాణాన్ని అర్చకులు రఘునాథచార్యులు, ముడుంబ శ్రీమన్నారాయణ చార్యులు ఘనంగా జరుపించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఏఎస్ఐ శేఖర్ రావు ప్రారంభించారు. భక్తులు, స్వామి వారి ఆశీర్వాద తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఢిల్లీ సత్యగ్రహ దీక్ష లో జెర్రిపోతుల అంజిని



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఢిల్లీలో జరిగిన సత్యగ్రహాదీక్ష లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు. ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ ను దేశ వ్యాప్తంగా దోషిగా చిత్రకరించే ప్రయత్నంలో అక్రమ అరెస్ట్ లు చేయటాన్ని నిరసిస్తూ ఢిల్లీ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని మాట్లాడుతూ జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షు డు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయటాన్ని తీవ్రంగా ఖండిం చారు. ఢిల్లీ లో గత నాలుగు రోజులుగా దీక్ష లు చేపట్టినట్లు చెప్పారు. దశల వారీగా రాష్ట్రంలో కూడ ఆందోళన లు చేపడతామని తెలిపారు.

---

మాదినేని సునీత 13 వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి 20వ వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి బొర్రా రాజశేఖర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, సూతకాని జైపాల్ . ముల్లపాటి సీతారాములు వీరశెట్టి సీతారాములు లయన్స్ క్లబ్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు సీత దంపతులు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావుకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పొదిలి హరినాథ్ వేముల రత్నాకర్ శ్రీరామనేని రామస్వామి తోటకూర శ్రీకాంత్ పల్లపు కొండలు గంగవరపు కిషన్ రాయి గుమ్మడిదల వెంకట్ నారాయణ మాదినేని దుర్గాప్రసాద్ ఏపూరి రాజారావు హనుమాయమ్మ వాసిరెడ్డి ఇంద్రాణి చైర్మన్ రుద్రాక్ష ల నరసింహా చారి ప్రధాన కార్యదర్శి బండారు అనంత చారి కోశాధికారి తూమాటి వీర బ్రహ్మాచారి ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు తూమాటి శ్రీరాములు రంగు శ్రీనివాస రావు సజ్జన పర్వతా చారి సంయుక్త కార్యదర్శి నాగేశ్వరరావు రంగురూపాచారి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ తాటికొండ నాగేశ్వరరావు సంబోజు శోభనాచారి ఎలగందుల రమణాచారి బండారు నరసింహా చారి పురిమల విశ్వనాథ్ , దుర్భాకుల కుమార్ శర్మ అవధాని రాధిక కామేశ్వరి ప్రముఖులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమే నా...!

- భూదాన్ అక్రమార్కుల నిగ్గు తేల్చాలి
- కమ్యూనిస్టుల చరిత్ర యూట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కి ఏం తెలుసు
- వామపక్షాల పోరాట ఫలితంగానే ఖమ్మంలో కాలనీల ఏర్పాటు!
- నిర్వాసితులకు తక్షణ సహాయం కింద లక్ష రూపాయలు ప్రకటించాలి
- ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి
- విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలు నున్నా నాగేశ్వరరావు, దండి సురేష్, గోకినేపల్లి వెంకటేశ్వర్లు, అవునూరి మధు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :**

ఇందిరమ్మ రాజ్యం అంటే కూలీ పనులు చేసుకుంటూ గూడు ఏర్పరుచుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చి వారిని మెడ పట్టి గెంటి టివేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని పలువురు వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇళ్ళ కూల్చి వేత సందర్భంగా ఎటువంటి నోటిసులు లేకుండా వారి సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా 2వేల మంది పోలీసులను,వందలాది మంది అధికారులను ఏర్పాటు చేసి తెల్లవారు జామునుంచే కూల్చి వేయడం గాౖజాయిల్ పై ఇౖజాయిల్ చేసిన దమన కాండను గుర్తు చేసిందన్నారు.ఖమ్మం నగరంలోని సిపిఐ ఎం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఎం,సీపీఐ,సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు,దండి సురేష్,గోకినపల్లి వెంకటేశ్వరరావు,న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుడు అవునూరి మధు లు మాట్లాడారు .ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం నుంచి నిరు పేదలు పట్టాలు పొంది 600మంది నివసిస్తు న్నారని తెలిపారు.వారి అందరి ఇళ్లు కూల్చి వేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని,విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా రాయ లేదన్నారు.2014నుంచి బడా బాబుల భూములను క్రమ బద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు క్రమ బద్ధీ కరించడం లేదని ధ్వజమెత్తారు.ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయనే అక్కడ వున్న నిరుపేదల ఇళ్లను కూల్చివేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.మొత్తం 62 ఎకరాలలోని 32 ఎకరాలలో ఇళ్ళ ను కూల్చి 250 కోట్ల ఆస్తిని స్వాదీనం చేసుకొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు మిగతా స్థలం ఏమైనదో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.నిరు పేదలు ఆక్రమణ దారులు కాదని,కూలీ పనులు చేసుకుని అప్పులు తెచ్చుకొని ఇళ్లు నిర్మించుకునే వారన్నారు.అటువంటి వారి ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడమని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు.జిల్లా కలెక్టర్ ప్రజల అధికారా లేక రియల్ ఎస్టేట్ వ్యాపార అని ప్రశ్నించారు.ఆయన సంఘటన పై చెప్పిన వివరాల ను పరిశీలిస్తే ఆ భూమి నీ ప్రభుత్వం బడా బాబులకు



కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.జిల్లా యంత్రాంగం నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ,ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులు సర్వస్వం కోల్పోయి తినడానికి తిండి కూడా దొరకక అల్లాడుతున్నారని,వారికి తక్షణ సాయం గా లక్షరూపాయలు అందించాలని, ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**- కమ్యూనిస్టుల చరిత్ర పిల్లకాకులకు ఎం తెలుసు**

తెలంగాణ సాయుధ పోరాటం లాంటి,ముదిగొండ భూపోరాటం వంటి మహత్తర పోరాటాల ద్వారా పేదలకు ఇళ్లు, స్థలాలు,భూములు సాధించినటువంటి కమ్యూనిస్టు పార్టీల చరిత్ర యూ ట్యూబ్ వెబ్ పెయిడ్ బ్యాచ్ కు ఏం తెలుస్తుందని వామ పక్షనేతలు మండి పడ్డారు.వామ పక్షాల పోరాటాలు లేకుండా వాళ్ళు మరణించకుండా,దెబ్బలు తినకుండా,నిర్బందింప పడకుండా ఖమ్మం నగరంలో నీ పేదలు నివసించే రామనగుట్ట,దానవాయిగూడెం,రామన్నపేట,అగ్రహారం,దంస లాపురం, వై ఎస్ ఆర్ కాలనీ వంటి కాలనీలు ఏర్పడ లేదని తెలిపారు.ఇందిరమ్మ పథకం కూడా తమ పోరాటాల వల్లనే వచ్చిందన్నారు.అటువంటి వామపక్ష పార్టీలపై యూట్యూబ్ వెబ్ ఛానల్ ఎల్లో జర్నలిస్టులు కొంత మంది కారుకూతలు తమ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.చరిత్ర తెలియక పోతే తెలుసుకొని ప్రచారం చేయాలని,అంతేకాని ప్యాకేజీ లు తీసుకొని జర్నలిజం విలువలు దిగజార్చ వద్దన్నారు.లేనియెడల ప్రజలే తగిన గుణపాఠం జేబుతారన్నారు.

**- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా**

పేదప్రజల ఇళ్లు నిర్మించి ఇస్తాం..మాది ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రభాల్గాలు పలికే జిల్లా మంత్రులు సంఘటన పై ఎందుకు మోనంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రులు నిర్వాసితుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,ఎటువంటి చర్యలు తీసుకున్నా నిర్వాసితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆయా పార్టీల రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు వై.విక్రం,మేకల శ్రీనివాస్,ఆవుల అశోక్ ,పాముల మోహన్, రాజు,జి.మస్తాన్,శంకర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూదాన భూములు నిరుపేదలకే దక్కాలి

- ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలి
- మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు..



**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** దశాబ్ద కాలం కిందట నుండి గూడు లేని పేదలందరూ కలిసి భూదాన భూముల్లో ఇల్లు నిర్మించుకుంటే వారికి కనీస వసతులు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, అప్పజెప్పకపోగా ఆ భూమి నుండి పేదలను ఖాళీ చేయించి పెద్దలకు అప్పజెప్పే దురుద్దేశంతో పేదలపై ప్రభుత్వం,పోలీస్ వీరుచుకుపడటం ఏమిటని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి ౖ.రంగారావు ప్రశ్నించారు.శుక్రవారం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ ఖమ్మం పేదలకు ఇల్లు ఇస్తానని ఎన్నికల నాడు హామీ ఇచ్చిన ప్రభుత్వం ఉన్న ఇల్లులు కూల్చడం ఏమిటని ఆయన మండిపడ్డారు. కనీసం పేదలకు నోటీసులైన ఇవ్వకుండా , దశాబ్దాల కాలంగా నివాసం ఏర్పాటు చేసుకుని చిన్నాచిత పనులతో కుటుంబాలు పోషణం చేసుకుంటున్నా పేదల జీవితాలని బుగ్గి చేసే అధికారం ఏమిటి అని ఆయన అన్నారు . ప్రభుత్వ చర్య వలన పేదలకు తీరని అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు పాలకులు వాగ్దానాలను విస్మరించి ప్రజలను ఎందుకు శిక్షి ంచారని ప్రశ్నించారు. భూదాన బోర్డు భూములు పేదలకు వ్యవసాయ ,నివాస యోగ్యత కోసమే ఇవ్వాలని అలాంటి అర్బన్ పరిధిలోని భూముల్లో పేదలు నివాసం ఏర్పాటు చేసుకుంటే వారిపై కక్ష కట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధ్వంస చర్యలకు నష్టపోయిన భూదాన ఇళ్ల స్థలాల బాధితులకు అక్కడే డబల్ బెడ్రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని తక్షణ సాయం కింద ఐదు లక్షల రూపాయలు బాధితులకు అందజేయాలని డిమాండ్ చేశారు. పునరావాసం వెంటనే కల్పించాలని , నిజమైన బాధితుల లిస్ట్ వెంటనే తయారు చేసి , వారికి వెంటనే నష్ట పరిహారం, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు గుర్రం అచ్చయ్య సివైపుల్లయ్య జి.రామయ్య ఆవుల అశోక్ కొల్లేటి నాగేశ్వరరావు బందెల వెంకయ్య ఆర్ శివలింగం ఏ వెంకన్న శిరోమణి ఝాన్సీ మంగతాయి ఎం నాగేశ్వరరావు కమ్మకోటి నాగేశ్వరరావు తిమ్మిడి హనుమంతరావు కే శ్రీను లాజర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు శుభవార్త

- ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ తలంబ్రాలను భక్తులకు ఇంట్టి వద్దనే అందజేయాలని ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం నిర్ణయించింది. మార్చి 27 న భద్రాచలంలో అత్యంత వైభవంగా జరగబోయే శ్రీరామనవమి వేడుకలను దృష్టిలో ఉంచుకొని వివిధ కారణాల వల్ల భద్రాచలం కు వెళ్లలేని భక్తుల కొరకు దేవదాయ శాఖ సహకారంతో ఇంటి వద్దకు కళ్యాణ తలంబ్రాలను చేరవేయబడునని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాలు ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ఆన్లైన్లో నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కార్గో సెంటర్లయందు 151 రూపాయలు చెల్లించి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ విధంగా బుక్ చేసుకున్న తలంబ్రాలను కళ్యాణోత్సవం అనంతరం భక్తుల ఇంటి వద్దకే చేరవేయబడునని తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను ఖమ్మం కార్యాలయం నందు ఆవిష్కరించారు.

## కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ప్రార్ధనలు ప్రారంభం

- ప్రారంభించిన ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, అంతర్జాతీయ ఉపన్యాసకులు మంగళగిరి డివైన్ మెర్సి సెంటర్ ఫాదర్ జైసన్
- ఆకట్టుకున్న గ్రూప్ డాన్స్ పోటీలు



**ఖమ్మం రూరల్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కరుణగిరి పుణ్యక్షేత్రంలో శుక్రవారం కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ప్రార్ధనలను ఉమ్మడి జిల్లా ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రారంభించారు. నాలుగు రోజులపాటు జరిగే కరుణగిరి పుణ్యక్షేత్ర ఉత్సవాలలో విశ్వాసులందరూ పాల్గొని ఏసుప్రభు దీవెనలు పొందాలని ఆకాంక్షించారు. తొలి రోజు మంగళగిరి డివైన్ మెర్సీ సెంటర్ అంతర్జాతీయ ఉపన్యాసకులు ఫాదర్ జై సన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ జై సన్ మాట్లాడుతూ తమ బృందం లోని బోధకులైన సిస్టర్ పునీత పౌస్టీన ద్వారా జరిగిన విషయాలు తెలియజేశారు.అవి కరుణ కోసం ఆ దేవుని వైపు చూచి ప్రార్థించగా అంధుడైన భక్తి ద్వారా స్వస్థత పొందినాడని తెలియపరిచినారు. ఆపత్కాలంలో కరుణ కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థించాలని వారిలో ఉన్న పాపపు ముద్ర తొలిగి పరలోకమునకు చెందిన ముద్ర కోసం ధ్యానించాలని కోరారు. దేవుని ప్రేమ అందరికీ శాశ్వతమైన హస్తముగా ఆదరిస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జాన్నేష్ , ఫాదర్ విన్సెంట్ , ఫాదర్ ఎలియాస్, ఫాదర్ యాంజిలో , ఫాదర్ అంతోని తదితరులు పాల్గొన్నారు. సాయంత్రము భద్రాచలం విచారణ గురువులు ఫాదర్ విన్సెంట్ దివ్య బలి పూజను సమర్పించారు. అనంతరం వివిధ విచారణ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గ్రూప్ డాన్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు

- గర్భిణీ స్త్రీలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి
- పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త :**

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, మంచి పుష్టికరమైన ఆహారం తీసుకోవాలని విశ్రాంత సిడిపిఓ ఉషారాణి, ఉదయశ్రీ,శివమ్మ గర్భిణీ స్త్రీలను కోరారు.శుక్రవారం నాడు ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని కొత్తూరు 2 కేంద్రములో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆరుగురు గర్భిణీ స్త్రీలకు ఘనంగా శ్రీమంతం నిర్వహించారు.అంగన్వాడీ ఉపాధ్యాయిని వాసిరెడ్డి శ్రీవెంకట నాగమణి అధ్యక్షతన సామూహిక శ్రీమంతాలు నిర్వహించగా అతిథులుగా హాజరైన విశ్రాంత సీడిపిఓలు ఉషారాణి, ఉదయశ్రీ,శివమ్మ లు కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేసి, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు.పలు అంగన్వాడీ కేంద్రములకు ఫర్నిచర్ సమకూర్చి, సామూహిక శ్రీమంతాలు నిర్వహిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు స్త్రీ శిశు సంక్షేమశాఖ చరిత్ర లోలిఖించదగినవని ఉషారాణి, ఉదయశ్రీ, శివమ్మ ల ప్రశంసించారు.కార్యక్రమంలో పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, అంగన్వాడీ ఆయా సీతమ్మ,స్వతంత్ర భారతి, చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.



# పండితాపురం లో వైభవంగా కళ్యాణ మహోత్సవం

**శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతుల పూజలు**

**సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికిన వేద పండితులు, భక్తులు, గ్రామస్తులు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు**

**భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు**



**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచా యతీ పరిధిలోని పండితాపురం గ్రామం లో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణోత్స వం శుక్రవారం పండితాపురం, కొమ్మినేపల్లి, కొండాయి గూడెం గ్రామాల భక్తులు ఉత్స వ కమిటీ ఆధ్వర్యంలో మహోత్స వ వేడుకల్లో భాగం గా పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సాంప్ర దాయబద్ధంగా పూజలు, అభిషేకాలు ని ర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య లక్ష్మీ ్మ దంపతులు మహోత్స వంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులకు సర్పంచ్ ధారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికా ర్జున్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లి బాబు యాదవ్, మద్దినేని రమేష్ బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిం జల నరసింహారెడ్డి, ధనియాకుల హను మంతరావు, తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి భద్రయ్య, భక్తులు, గ్రామస్తులు, ఉత్స వ కమిటీ సభ్యులు సాంప్రదాయ బద్ధంగా మేళ్ల తాళాలతో అపూర్వ స్వాగ తం పలికారు. కళ్యాణ మహోత్స వాన్ని కలిసికట్టుగా జరుపుకోవడం ఆనందదా యకం అన్నారు. ఎటువంటి అవాంఛనీ య సంఘటనలు చోటు చేసుకోకుండా సింగరేణి సి ఐ ఎన్. సాగర్, స్థానిక ఎస్సై పి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కళ్యాణోత్స వ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్య దర్శి జి. శంకర్, ఏవో బి. తారా దేవి, ఏ ఈ ఓ భాస్కర్, హెల్త్ సూపర్వైజర్ నరేందర్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు, దుండిగల శబరినాథ్, అంబడిపూడి శ్రీనివాసరావు, అంబడిపూడి వెంకటేశ్వ ర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్ల య్య, నాగండ్ల జగ్గయ్య, పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు, శీలం పుల్ల య్య, మేకపోతుల మహేష్, కొమ్మినేని శ్రీనివాసరావు, మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, గుగులోతు చింటూ, ఆలోత్ శివ, అరెం రవి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ నిర్వాసితులకు అండగా ఎమ్మెల్యే

**గంగాధర, ప్రభాత వార్త :**



గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేసి, భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో తనకున్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ భూ సేకరణ చేసి, నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నారాయణపూర్ భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి ఇప్పటికే ప్రభుత్వం నుండి రూ. 23.50 కోట్లను మంజూరీ చేయించారు. శుక్రవారం రోజున రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ పరిహారం కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పరిహారం మంజూరుకు ఉత్తమ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం, పాలకులు నారాయణపూర్ ముంపు బాధితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకొని వారికి న్యాయం చేస్తామని తెలిపారు. కాగా పరిహారం మంజూరుకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మన్నేపల్లి నరసింహారావు

**యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.నాగేశ్వరరావు**

**కామేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెంది న ఉపాధ్యాయుడు మన్నేపల్లి నరసింహా రావు బాధ్యతాయుతంగా సమర్థవంతం గా విధులు నిర్వహించి వృత్తికే వన్నెతెచ్చా రని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి రాందాస్, మాజీ ప్రధాన కార్యదర్శి వీరబాబు, డీసీఈబీ కార్యదర్శి కే. వెంకటేశ్వర్లు అన్నారు. నరసింహారావు ఉద్యోగ విరమణను పుర స్కరించుకొని శుక్రవారం పాఠశాలలో నిర్వ హించిన సన్మాన మహోత్స వ కార్యక్రమం లో వారు పాల్గొని ప్రసంగించారు. విద్యాభి వృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు చేసిన కృషిని ప్రశంసించారు. యుటిఎఫ్ లో క్రియాశీలక పాత్రను పోషించి ఉపా ధ్యాయుల సమస్యల పరిష్కారానికై శక్తి వంచన లేకుండా కృషిచేసి స్ఫూర్తిదాయ కంగా నిలిచారని అన్నారు. వారి సేవలను కొనియాడుతూ శాలువా కప్పి నరసింహా రావు దంపతులను ఘనంగా సత్కరించా రు. ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయు లు, ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సి న బెనిఫిట్స్ ను జాప్యం చేయకుండా అంద జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు టిఎఫ్ మాజీ అధ్యక్షులు జీవి నాగమల్లేశ్వ రరావు, మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, పిఆర్టియు మండల అధ్యక్షు లు పి. రాములు, కార్యదర్శి ఎన్. వెంకన్న, టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయులు దేవేందర్, జక్కం పూడి కృష్ణ, శేషయ్య, పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు పి. జ్యోతి, జిల్లా సైన్స్ ఆఫీస ర్ రచ్చ శ్రీనివాస్, బి. రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, జె. రామా ప్రభ, అరుణ, భవాని, ఎం. సుబ్బారావు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, పాఠశాల సిబ్బంది తదితరులు పా ల్గొని నరసింహారావు దంపతులను సన్మా నించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.



## లంబాడి పెళ్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బండి సంజయ్

**మల్యాల/ ప్రభాతవార్త**



మల్యాల మండలం లంబాడి పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ద్వితీయ వార్షిక ఉత్స వాలు, స్వామివారి కల్యాణ మహోత్స వాలలో శుక్రవారం రాత్రి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన శ్రీ స్వామి వారలకు దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాగా, ఆలయంలో ఉత్స వాలలో భాగంగా ఉదయం యాగశాల ప్రవేశం, ధ్వజ కుంభారాధన, అగ్ని ప్రతిష్ట, మూలమంత్ర హోమం, ధ్వజారోహం, నిత్య పూర్ణాహుతి, గరుడ బలి, మహనివేదన, మంగళ శాసనం, తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు,

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసిన మద్దులపల్లి సర్పంచ్

**మహాదేవపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత పదిమంది లబ్ధిదారులకు కాపీలు అందజేశారు. లబ్ధిదారుల కృతజ్ఞతలు...లబ్ధిదారులు తమకు ఇళ్లు మంజూరు చేసినందుకు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు మరో అడుగుగా మారింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కల్వకోటలో కాంప్లెక్స్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహణ

**మేడిపల్లి, ప్రభాతవార్త:**

మేడిపల్లి మండలంలోని కల్వకోట కాంప్లెక్స్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి ఎ. లక్ష్మీ ్మనర్స య్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు త్రిలోచన్ రెడ్డి, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 మీటర్ల పరుగుపందెం, 50 మీటర్ల హార్డిల్స్ రేస్, జిగ్‌జాగ్ రన్నింగ్, ఖబడ్డీ, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతి పోటీలో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి స్పష్టంగా కనిపించాయి. అనంతరం మండల విద్యాశాఖాధికారి లక్ష్మీ ్మనర్స య్య మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు కీలకమని, క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా నాయకత్వ లక్షణాలు, సహనశక్తి, సమన్వయం, జట్టు భావన పెంపొందిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.



# 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల కోల్ బెడ్ మిథేన్ అన్వేషణ

- వేలంలో సింగరేణి పాల్గొనాల్సిందిగా కేంద్ర మంత్రిత్వ శాఖ సూచన...
- సీఎండీ డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతితో ఏడీజీ శ్రీ సచిన్ కుమార్ భేటీ




**కొత్తగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** బొగ్గు అన్వేషణలో 13 దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు పొరలలో ఉన్న మిథేన్ గ్యాస్ వనరుల అన్వేషణకు అవకాశం లభించనుంది. కేంద్ర పెట్రోలియం మరియు సహజ వనరుల మంత్రిత్వ శాఖ సింగరేణి ప్రాంతంలో గుర్తించిన మూడు ప్రధాన బ్లాక్ ల అన్వేషణ లో పాల్గొనాల్సిందిగా ఆ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతిని కలిసి కోరారు. దేశ వ్యాప్తంగా ఈ వాయువును ఉత్పత్తి చేయడానికి పలు రాష్ట్రాల్లో బ్లాక్ లను గుర్తించావరని, దీనిలో ప్రాణహిత గోదావరి లోయ ప్రాంతం కూడా ఉందని, దీనికి సంబంధించి ముందుగా అన్వేషణ జరపడానికి త్వరలో కేంద్ర పెట్రోలియం శాఖ వేలం నిర్వహించబోతోందని తెలిపారు. సింగరేణి సంస్థ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటిలో సింగరేణిలో ప్రాంతంలో ఆరు జిల్లాల్లో మూడు ప్రధాన బ్లాక్‌లను గుర్తించామన్నారు. వీటిలో మంచిర్యాల, పెద్దపల్లి, కొమరమ్ భీమ్, ఒక బ్లాక్‌గా (5 బిలియన్ క్యూబిక్ మీటర్ల వనరులు ), భద్రాద్రి కొత్తగూడెంలో ఒక బ్లాక్ (2 బిలియన్ క్యూబిక్ మీటర్ల), భద్రాద్రి కొత్తగూడెం, ములుగు కలిపి ఒక బ్లాక్‌గా(12 బిలియన్ క్యూబిక్ మీటర్ల) గుర్తించారని, ఈ బ్లాక్ ల్లో అన్వేషణ జరపడానికి సింగరేణి సంస్థ త్వరలో జరిగే వేలంలో పాల్గొనాల్సిందిగా వారు కోరారు. ఈ మూడు బ్లాక్ లలో దాదాపు 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల మిథేన్ గ్యాస్ వనరుల లభ్యత ఉన్నట్లు ప్రాథమిక అంచనా ఉన్నట్లు తెలిపారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా చమురు, ఇంధన రంగాలను స్వయం సమృద్ధిని సాధించడంలో ఇది ఒక అంతర్భాగ నిర్ణయంగా పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై కూలంకశంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీఎండీ డాక్టర్ బుద్దప్రకాశ్ జ్యోతి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సచిన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

- ఎన్నికల ఎరగా మారిన రైతుబంధు
- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏసంగి రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలని అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోడి అమరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అశ్వాపురం లోని మండల పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ యాసంగి వరి నాట్లు పూర్తి అయి నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు అనంతరం రైతుబంధు ఇస్తామని హడావిడిగా ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు మాట నిలబెట్టుకోలేదని, మొదట డిసెంబర్ ఆపై సంక్రాంతి ఇప్పుడు మార్చి అంటూ రైతుబంధును వాయిదా వేస్తున్నారని విమర్శించారు. పంట పెట్టుబడి సాయానికి అందే రైతు బంధు రాక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెస్తూ నష్టపోతున్నారని, పంచాయతీ ఎన్నికల్లో రైతుల ఓట్ల కోసం ఒకసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి ఆ తర్వాత సహకార ఎన్నికలను కూడా రద్దు చేయడం వెనక రైతుబంధు ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. రైతుబంధును కేవలం ఎన్నికల ఎరగా వాడుతున్నారని, ఇప్పటికైనా రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# పదవీ విరమణ పొందుతున్న జీఎంకు ఆత్మీయ సన్మానం

- పాల్గొన్న డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ, కే.వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** ఈ నెల 28 వ తేదీన పదవీ విరమణ పొందుతున్న సందర్భముగా సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ (ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాసరావు శుక్రవారము నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో ఐ పిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పి పి) కే.వెంకటేశ్వర్లు జనరల్ మేనేజర్ (ఎక్స్ప్లోరేషన్) బి.శ్రీనివాస రావు ని పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు, వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ... సుమారు 37 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో బి.శ్రీనివాస రావు సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో క్రమశిక్షణతో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని, మైనింగ్ విభాగం లో ముఖ్యముగా ఎక్స్ప్లోరేషన్ విభాగం లో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని, సింగరేణి సంస్థలో క్రిటికల్ మినరల్స్ ఎక్స్ప్లోరేషన్ కొరకు కృషి చేశారని తెలుపుతూ వారు చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో జీఎం(సిపిపి) ఏ.మనోహర్, జీఎం(పర్సనల్) ఐఆర్ పిఎం కవితా నాయుడు, జీఎం(ఎంఎస్) బొజ్జ రవి, జీఎం(సిహెచ్‌పి) పి.ఎలిషా, జీఎం(ఐ పిఎం) సి హెచ్.శ్రీహరి, జీఎం(ట్రాన్స్పోర్ట్) ఎం.రామనాథం, జీఎం(ఈ ఎం) పి.మురళీ కృష్ణ, జీఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు, జీఎం(ఈ ఎం) ఎస్.వి.రామ మూర్తి, జీఎం(పి పి) జి.దేవేందర్, జీఎం(సోలార్) బి.సీతారామం, హెచ్ఓడి(విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, ఇతర జీఎంలు, పాల్గొన్నారు.

# మంచి నీళ్ల ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి27:** పినపాక ఎమ్మెల్యే పాయం



వెంకటేశ్వర్లు శుక్రవారం మణుగూరు మండలం అరుంధతినగర్‌లో సుమారు రూ.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించబడుతున్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణం నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ వాటర్ ట్యాంకు నిర్మాణంతో ప్రాంత ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఈ లక్ష్మీ , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతి, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా , వార్డు సభ్యులు మానస, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమెర్ద గ్రామపంచాయతీలో గ్రామసభ

**అశ్వాపురం, ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** అమెర్ద గ్రామపంచాయతీలో శుక్రవారం సర్పంచ్ కోర్స కృష్ణ అధ్యక్షతన సాధారణ గ్రామసభ నిర్వహించటం జరిగింది ఈ గ్రామసభలో వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ముందుగా గ్రామ పంచాయితీ నివేదికను పంచాయతీ కార్యదర్శి సైదులుచదివి వినిపించారు. అనంతరం శాఖల వారీగా వివిధ అధికారులు వారి శాఖలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో మంచినీటి సమస్య పారిశుద్ధ్య నిర్వాహణ వీధిలైట్లు వీటిపై సుదీర్ఘంగా చర్చించారు గ్రామస్తుల నుంచి ఇందిరమ్మ ఇండ్ల కొరకు ఆసరా పెన్షన్ల కొరకు కొత్తగా నిర్మించుకున్న ఇండ్లకు ఇంటిపన్నులు తదితర సమస్యల గురించి గ్రామపంచాయతీకి తెలియజేశారు కొరసావారిగూడెం యువకులు గ్రామపంచాయతీలో బెల్ట్ షాపులు ఇష్టం వచ్చిన ధరలకు అమ్ముతున్నారని వాటిని నివారించాలని బెల్ట్ షాపుల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇచ్చారు.




గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి వాటిపై తగు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ కోర్సా కృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల అంజిబాబు, అనంతనేని సురేష్, వార్డు సభ్యులు , వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 27:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ మసీదు నందు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శుక్రవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, సీనియర్ నాయకులు పోలమూరి రాజు , సామ శ్రీనివాస్ రెడ్డి, ఐతనబోయిన సతీష్, కూనవరం పంచాయతీ వార్డు సభ్యులు బర్ల శ్వేతన్, సమితి సింగారం వార్డు సభ్యులు కోలపిన్ని మానస, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



# గుప్త నిధుల కోసం అన్వేషిస్తున్న వారి మీద కేసు నమోదు

**పెనుబల్లి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామ శివారులో బుధవారం సాయంత్రం గుప్త నిధుల కోసం జరిపే తవ్వకాలు గ్రామం లో కలకలం రేపాయి. గ్రామం లోని ముత్యాలమ్మ గుడి సమీపం లో అదే గ్రామానికి చెందిన కంచి. గోపాల్ రావు తన మిత్రుడైన వినన్నపేట మండలం పుట్రేల గ్రామానికి చెందిన బిక్కుమల్ల. తిరుపతిరావు ఇద్దరూ కలిసి ఏరు గట్ల గ్రామం శివారులో ఉన్న గొర్రెపాటి. నాగేశ్వరరావు కౌలుకు చేస్తున్న పత్తి చేనులో లంకె బిందెలు ఉన్నాయని వాటిని తీయాలని నిర్ణయించుకొని రుద్రంపూర్ కు చెందిన బాసబోయిన. రాజేష్ ను మరియు గొల్లమందల గ్రామానికి చెందిన వీరమల్ల. రాధాకృష్ణను మరియు ఏరుగట్ల గ్రామానికి చెందిన కట్టబోయిన. మోహన్ రావు మద్రి. గంగయ్య గొర్రెపాటి. నాగేశ్వరరావు ఒక పూజారిని తీసుకొని జెసిబి ని మాట్లాడుకుని వెళ్లి పత్తి చేనులో తవ్వుతుండగా ప్రక్కన మిరప చేలో కాపలా ఉన్న రైతుకు జేసీబీ తవ్వకం శబ్దాలు విని గ్రామస్తులకు సమాచారమివ్వగా గ్రామస్తుల సమాచారం మేరకు వీ.ఎం. బంజర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షుద్ర పూజలు చేసే ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారని సమాచారం. సంఘటనా స్థలం లో వదిలి వెళ్ళిన జేసీబీ, మరో మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎన్ . వెంకటేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎన్. వెంకటేష్ తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్

**కల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** కల్లూరు లో రంజాన్ నెలను పురస్కరించుకుని శుక్రవారం ముస్లిం యువత ఇచ్చిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుపు మర్తి చంద్ర రావు, మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, తక్కెళ్ళ ప్రసాద్, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ దారా రంగా , త్రినాధ్, టౌన్ ప్రెసిడెంట్ ఉస్మాన్ , ఇలియాజ్, బాజీ, ఫాస్ట్ ఫుడ్, ఎస్ కె బాజీ, ఇమ్రాన్ , ఇబ్రహీం , హుస్సేన్, జామియా మసీద్ కమిటీ సదర్ హనీఫ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.